తెలుగులో వెలువడుతున్న
ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

సెప్టెంబర్-2020 ₹20/-




బొమ్మానందం- 9

భార్య గురించి భర్త...
భర్త గురించి భార్య...
ఏమనుకుంటారు- 10

బాచి కార్టూన్లు
అనుబంధ పుస్తకం- 19





ఇది ప్రత్యేక ప్రకటన

హాస్యానందం


# నవంబర్ సంచిక తెలుగు టీవీ సీరియళ్ల ప్రత్యేక సంచికగా రూపు దిద్దుకుంటుంది.

ఇది పోటీ కాదు గానీ
ఒకో కథకి
**1000 రూపాయలు చొప్పన**
ఐదు కథలకీ...
ఒకో కార్టూన్‌కి
**500 రూపాయలు చొప్పన**
పది కార్టూన్లకీ
బహుమతులు
ఇవ్వబడుతుంది.




ఈ ప్రత్యేక సంచికకై రచయితలు, కార్టూనిస్టులు, తమ తమ కథలు, కార్టూన్లు... ఎవరినీ నొప్పించకుండా, టీవీ సీరియళ్ళు మన జీవితాల్లో ఎలా పెనవేసుకుపోయాయో చూపిస్తూ... హాస్యాన్ని రంగరించి పంపించండి!

**10 కథలు, బాగున్న అన్ని కార్టూన్లు నవంబర్ సంచికలో ప్రచురించబడతాయి**




మీ కథలూ, కార్టూన్లూ ఈ కింది మెయిల్‌కి పంపవలెను.
hasyanandam.mag@gmail.com

కథలు, కార్టూన్లు మాకు చేరవలసిన ఆఖరు తేదీ: **అక్టోబర్-10, 2020**





సంపూర్ణహాస్య మాస పత్రిక

**సంపాదకులు: రాము.పి**

సెప్టెంబర్-2020
18వ సంవత్సరం ✦ 195 వ సంచిక

*Publisher& Editor-* Ramu.P

*Full Pillar-* Bnim

*Well Wishers:*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Mallik, Sanku

*D.T.P*
P. Ramalakshmi, 9440304993

*Perpetuals*
A.Dayakar, Ramakrishna,
Lepakshi, Bannu, Krishna
Bachi,Nagisetty, Nagraj, Venkat




ముఖచిత్రం: సురభి
కార్టూన్: గోపాలకృష్ణ


సంవత్సర చందా
రూ.300/-

2 సంవత్సరాల చందా
రూ.500/-
(పోస్టల్ చార్జీలతో)



Editorial Office: **HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503,**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**
email: **hasyanandam.mag@gmail.com**



**Hyderabad & Secunderabad Distributors:**
M.Panduranga
**Risingsun News Agency**
Shop. No. 5-4-778/1, Near Iskon Temple, Abids,
Hyderabad. Cell. 9666680857.


**హాయిగా నవ్వుకోడాన్ని మించిన ఆట విడుపు లేదు** -మిల్టన్ బెర్లె

## కోయ్...సానందంగా...

**హాస్యానందం అభిమానులకు...**
**ఆప్తులకు... సన్నిహితులకు**
**హాస్యాభివందనాలు**


ప్రతి యేడాది కార్టూనిస్టులు, కార్టూన్ ఇష్టులు ఎంతగానో ఎదురు చూసే రోజు- మే,20, తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం.

ఈ యేడాది కరోనా కారణంగా ఈ సంబరం వాయిదా పడింది. ఇలాంటి వాతావరణంలో ఈ పండగ చేద్దామా... వద్దా... అని కార్టూనిస్టు మిత్రుల, శ్రేయోభిలాషుల, పోటీలో గెలుపొందిన విజేతల అభిప్రాయాలను సేకరించగా, అందరూ కూడా ఎంత ఆలస్యమయినా సభ నిర్వహించాలని కోరారు. ఇప్పుడు పరిస్థితులు కాస్త కుదుట పడిందని మా శ్రేయోభిలాషి డాక్టర్ రమణగారు ఈ కార్యక్రమం నిర్వహణకు ఆమోదం తెలిపారు. ఆయనకు కార్టూనిస్టుల తరపున హాస్యానందం కృతజ్ఞతలు తెలుపుకుంటోంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేయడానికి అంగీకరించిన డా॥ కె.వి.రమణగారు, శ్రీతనికెళ్ళ భరణిగారు, డా॥యండమూరి వీరేంద్రనాథ్‌గారు, డా॥ సుదర్శన్‌గారు, శ్రీ వి.సుబ్బరాజుగారు, శ్రీమతి భావరాజు పద్మిని గార్లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

ముందుండి నడిపించే సత్కళాభారతి శ్రీ సత్యనారాయణగారికి, శ్రీబ్నింగారికి ధన్యవాదాలు.

అందరూ ఆనందంగా... ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ...



Ramu.P

**గమనిక:**
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

Smile in every page Satisfaction in every smile

## ఎక్కడెక్కడ ఏ ఏ నవ్వులున్నాయో...

### కథలు


| | | |
|---|---|---|
| రోడ్డుగుంతలు, మూర్తిగంతులు | -అవ్వారు శ్రీధర్ బాబు | -15 |
| క. కా. కి. | -కలవల గిరిజా రాణి | -35 |
| పెంపుడు పావురాలు | - అభిమన్యు | -43 |
| త్రాసులో మోసం | -యు.విజయశేఖర రెడ్డి | -45 |


### సీరియల్స్


| | | |
|---|---|---|
| సుందరి-సుబ్బారావు | -మల్లాదివెంకటకృష్ణమూర్తి | -10 |
| ఇందు చందు-నవ్వులవిందు | -కంఢ్లకుంట శరత్‌చంద్ర | -38 |
| దెయ్యాల కొంప | -కోలపల్లి ఈశ్వర్ | -46 |


### శీర్షికలు


| | | |
|---|---|---|
| హాస్యానందం శతకం | -కుంచనపల్లి ద్వారకానాథ్ | -5 |
| తర్కారావు కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -18 |
| ఫన్‌పంచ్ | -గుండు సుదర్శన్ | -50 |


### ప్రత్యేకం


| | |
|---|---|
| బొమ్మానందం | -9 |
| ఏడు నవ్వులు | -14 |
| ఆర్టూన్లు | -42 |


ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ బాచిగారి కార్టూన్లతో
అనుబంధ పుస్తకం- 19 నుండి 34 పేజీల వరకు.

కథలకు బొమ్మలు- దయాకర్, కృష్ణ, వెంకట్, చైతన్య, దొరశ్రీ

### కార్టూన్ శీర్షికలు...


| | |
|---|---|
| సినీటూన్ | -4 |
| రాజ'కీ'యం | -5 |
| నవ్వులబడి | -6 |
| ప్రోత్సాహక బహుమతులు | -7 |
| శంకర్‌గారి రేఖాశిస్సులు | -8 |
| నవ్వే ఆనందం | -12 |
| ఆఫీస్ టూన్ | -13 |
| కింకారావం | -16 |
| చిత్రహాసం | -17 |
| అదన్నమాట | -36 |
| ఫ్యూచర్ పంచ్ | -37 |
| రాజాధిరాజరాజమార్తాండ | -40 |
| మిస్టర్ కాక్ | -41 |
| ఈతరం కోడలు | -44 |
| లాఫింగ్‌పిల్ | -45 |
| సైలెంట్ స్మైల్ | -48 |
| టింకు | -49 |
| ది బెస్ట్ కార్టూన్ | -51 |



### ఈ సంచికలో కార్టూనిస్టులు

- ✦ జయదేవ్
- ✦ సుభాని
- ✦ సరసి
- ✦ గోపాలకృష్ణ
- ✦ లేపాక్షి
- ✦ బాచి
- ✦ బన్ను
- ✦ రామశర్మ
- ✦ రామ్‌శేషు
- ✦ గాంధి
- ✦ నాగిశెట్టి
- ✦ నాగ్రాజ్
- ✦ కృష్ణ
- ✦ సాయికృష్ణ
- ✦ కామేష్
- ✦ ఆదినారాయణరావు
- ✦ చక్రవర్తి
- ✦ శ్రీ
- ✦ దాస్
- ✦ వెంకీ
- ✦ ఎస్.ధీరజ
- ✦ ప్రసిద్ధ
- ✦ కాశ్యప్
- ✦ నాథ్
- ✦ దొరశ్రీ
- ✦ శ్రీధర్
- ✦ ప్రసాద్ కాజ
- ✦ శరత్‌బాబు
- ✦ వనజశ్రీ
- ✦ ఎమ్.రాము
- ✦ వర్మ
- ✦ తోపల్లి ఆనంద్
- ✦ కందికట్ల
- ✦ జాకీర్
- ✦ అరుణ్
- ✦ టి.భాస్కర్
- ✦ ప్రేమ్
- ✦ ప్రభాకర్


### సినీటూన్



BANNU



# రాజ'కీ'యం



-సుభాని





















కంచనపల్లి ద్వారకానాథ్, 9985295605

స్మైల్‌కు స్మెల్ వుండదు
స్మైల్‌కు రూపు వుండదు
కానీ ముఖారవిందమై కనిపిస్తుంది నవ్వు
**నిక్కముగ నిజము చెప్పు హాస్యానందం!** ॥69॥

పిల్లల కథలలో నవ్వులుండుటే కాదు
నీతులు విజ్ఞానవినోదాలుంటాయి
నవ్వుతోనే నేర్చుకుంటారు బాల మేధావులు
**నిక్కముగ నిజము చెప్పు హాస్యానందం!** ॥70॥

**భ**మిడిపాటి, ముళ్ళపూడి, భానుమతి
మునిమాణిక్యం, జంధ్యాల వారి హాస్య రచనలు
తరతరాలు నవ్వుకునే తెలుగు వెలుగులు
**నిక్కముగ నిజము చెప్పు హాస్యానందం!** ॥71॥


**ధ**నము గుణములతోటి బతకవచ్చు
పువ్వుకు తావి అబ్బినట్లు నవ్వు తోడైన
బతుకు నందనవనం కాదా
**నిక్కముగ నిజము చెప్పు హాస్యానందం!** ॥72॥

**న**గుమోము కనలేని అన్నాడు త్యాగరాజు
సమస్యలు పరిష్కారం నవ్వులతోనే చేశాడు రామలింగ కవి
జటిలమైన చిక్కుల్ని నవ్వులతోనే విడగొట్టాడు బీర్బల్
**నిక్కముగ నిజము చెప్పు హాస్యానందం!** ॥73॥

## రీసౌండ్

✦ **ఎస్.మణికుమారి, విశాఖపట్టణం**

**ఆ**గష్టు హాస్యానందం ప్రత్యేకంగా తయారయ్యి మమ్మల్ని హాస్యంతో ఆనందం కలిగించింది. ముఖ్యంగా మధ్యపేజిలో గుండుసుదర్శనంగారి–'క.కా.కా.కో. క.కా.క.' సూపర్. ఎడిటర్‌గారి ప్రశ్నలకు ఆయన ఇచ్చిన సమాధానాలు నవ్విస్తూనే ప్రస్తుత పరిస్థితులను కళ్ళముందుంచాయి. ఈ సంచికలో ప్రచురించిన కార్టూన్ పోటీ ఫలితాలలో గెలుపొందిన కార్టూన్‌లన్నీ బావున్నయి.




✦ **వి.వి.కుమార్, బెంగళూరు**

**హా**స్యానందం ఆగష్టు సంచిక మనోహరంగా ఉంది. కథలన్నీ, కార్టూన్లు చాలా బావున్నాయి. శంకర్‌నారాయణగారి వ్యాసం చదివాక ఇంత గొప్ప వ్యక్తి 'ఉన్నప్పుడు' ఆయన గురించి తెలుసుకోలేక పోయామే అన్న బాధ కలిగింది. హాస్యానందంలో కార్టూనిస్ట్‌ల బొమ్మలతో పుట్టినరోజు శుభాకాంక్షలు ఆయన్ను ఎప్పుడూ చిరస్మరణీయుణ్ణి చేస్తుంది. ఇక ఈ సంచికలో ప్రచురించిన కండ్లకుంట శరత్‌చంద్రగారి ఇంటర్వ్యూ సూపర్. ఆయన సాహితీ ప్రస్థానం, మనోభావాలు, హాస్యచతురత... ఇవన్నీ ఆయన్నీ పూర్తిగా ఆవిష్కరించింది. మీకు అభినందనలు.

✦ **ఆర్.సుజాత, గుంటూరు**

**ఆ**గష్టు హాస్యానందం ఆద్యాంతం అలరించింది. సుదర్శన్‌గారి 'క.కా.కా.కో.క.కా.క.', కండ్లకుంట శరత్‌చంద్రగారి ఇంటర్వ్యూ, కార్టూన్‌పోటీ ఫలితాలు ఈ సంచికని ప్రత్యేక సంచికగా నిలబెట్టాయి.

✦ **యండమూరి వీరేంద్రనాథ్, హైదరాబాద్**


**ఆ**గష్టు సంచికలో ప్రచురించిన కార్టూన్ పోటీ ఫలితాలలో అన్ని కార్టూన్లు బావున్నాయి. ముఖ్యంగా 'బాచి అవార్డు'లో మొదటి బహుమతి పొందిన కార్టూన్ చాలా బాగుంది. కార్టూనిస్ట్ పద్మగారికి అభినందనలు.

✦ **కాపర్తి అనూరాధ, ముంబై**

**హా**స్యానందం ఆగష్టు సంచికలో మధ్యపేజీలో ప్రచురించిన గుండుగారి 'క.కా.కా.కో.క.కా.క.' చాలా బాగుంది. ఇంటర్వ్యూ అనగానే ఏవో సీరియస్‌గా అభిప్రాయలు, అనుభవాలతో రెండు పేజీలతో ముగిస్తారు. కానీ ఈ సంచికలో నాలుగు పేజీలలో వచ్చిన కండ్లకుంట శరత్‌చంద్రగారి ఇంటర్వ్యూ సూపర్. ఈ ఇంటర్వ్యూ ఆసాంతం ఒక కథలా చదివించింది. చాలామంది ఈయన అనుభవాలనుంచి చాలా విషయాలు నేర్చుకోవచ్చు అనిపించింది. ఇంతమంచి ఇంటర్వ్యూ చేసిన మా హాస్యానందానికి కృతజ్ఞతలు.

✦ **సి. హెచ్.గోపాలకృష్ణ,హైదరాబాద్**

**ఆ**గష్టు సంచికలో–గొప్ప 'పెన్సిల్ పోర్ట్రైటర్ శంకర్ ' వ్యాసం చాలా బాగుంది. శ్రీశంకర్‌గారి పరిచయం క్లుప్తంగా ఇచ్చినా, పూర్తిగా ఆయనేంటో మాకర్థమయేటట్లు రాసారు శ్రీ సుధామగారు.వారికి మా కృతజ్ఞతలు. నవ్వించే కార్టూన్లు ఎంతగా ఆలోచింపజేస్తాయో కార్టూన్ పోటీల్లో గెలుపొందిన కొన్ని కార్టూన్లు నిరూపించాయి.



# ఈ నెల ప్రోత్సాహక బహుమతులు




కార్టూన్‌ని ప్రాణంగా ప్రేమించిన **శ్రీమతి వాగ్దేవి జ్ఞాపకార్థం** కార్టూన్ కళని ఆరాధిస్తున్న కార్టూనిస్ట్‌లకు **వాగ్దేవి పురస్కారం-** ప్రతినెలా ఒక కార్టూనిస్ట్‌కి **1000 రూపాయలు& ప్రశంసాపత్రం**

**శ్రీ వాగ్దేవి విశ్వేశ్వరరావు గారు** అందజేస్తున్నారు.



ఈ నెల పురస్కార గ్రహీత **-రామశర్మ**

## ది బెస్ట్ కార్టూన్ ఆఫ్ ది మంత్ !

**ప్రోత్సాహక బహుమతి: రూ.1000/-**

మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో **కార్టూన్ ఇష్టులు శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు** ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి **ఒక మంచి కార్టూన్‌కి రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.



ఈ నెల బెస్ట్ కార్టూనిస్ట్-
**వనజశ్రీ**

కార్టూన్ 51 వ పేజీలో




కార్టూనిస్ట్ శ్రీ జె.ఎస్.ఆర్. **(జె. శ్రీరామచంద్రమూర్తి గారు)** వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం **కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలని ప్రతినెలా 500 రూపాయలు బహుమతిగా ఇస్తున్నారు.**


హాస్యానందంకు ఈనెల వచ్చిన కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి ఈ బహుమతి ఇవ్వబడుతుంది.

ఈనెల బహుమతి పొందిన కార్టూన్




హాస్యానందం మే కామిక్ స్పెషల్ సంచికలో ప్రచురించి బొమ్మల కథల్లో... ఎక్కువ ఫ్రేముల్లో చక్కటి కథ చెప్పిన కార్టూనిస్టుకి - హాస్యానందం ఫుల్‌పిల్లర్ శ్రీ బ్నింగారు బహుమతి ఇవ్వడానికి ముక్కున్నారు.

ప్రముఖ దర్శకులు శ్రీ వరా ముళ్ళపూడి, హాస్యానందం మే సంచిక నుండి 55వ పేజీలో ప్రచురించిన 'ప్రజ్ఞ' కథని సెలక్ట్ చేసీ, **'బాపు సీన్ ప్లే అవార్డు'**ని కార్టూనిస్టు **శ్రీ ప్రసాద్ కాజ** గారికి ఇవ్వడానికి నిర్ణయించారు.





# Shankar గారి రేఖాశీస్సులు

Happy Birthday



గంధం- సెప్టెంబర్,2



రోహిణి-సెప్టెంబర్,5



ఓనావ-సెప్టెంబర్,8



బుజ్జాయి-సెప్టెంబర్,11



జయదేవ్-సెప్టెంబర్,13



అశోక్ బోగ-సెప్టెంబర్,13



అనుపోజు అప్పారావు
సెప్టెంబర్-14



బాలి- సెప్టెంబర్, 28

'సెప్టెంబర్' లో పుట్టిన కార్టూనిస్ట్ మిత్రులందరికీ **జన్మదిన శుభాకాంక్షలు.**


-హాస్యానందం


(అక్షజ్ఞవారి 'మన కార్టూనిస్టుల రూపురేఖలు' సౌజన్యంతో)


# బొమ్మానందం


నిజం చెప్పొద్దూ.... కరోనా వల్ల కాసిన్ని గొప్ప లాభాలు కలిగాయి... తెలుగుతెర నవ్వులతో 'బ్రహ్మానందం' కలిగిస్తున్న **బ్రహ్మానందం గారు** తనలో దాచుకున్న చిత్ర కళని ఇలా వెలికి తెచ్చి చూపారు....











మల్లాది వెంకటకృష్ణమూర్తి

# సుందరి-సుబ్బారావు

## (వీళ్ళ పెళ్ళైంది!)

**ఇందులో జరిగిన కథ ఉండదు... అంతా జరుగుతున్న కథనే!..
కాబట్టి ఇక్కడ్నుంచే మళ్ళీ చదవటం మొదలెట్టేయండి!**

**సుబ్బారావ్ షష్ఠిపూర్తికి ఓ జర్నలిస్ట్ వచ్చాడు.**

**అతను సుబ్బారావ్‌ని కొన్ని ప్రశ్నలు అడిగాడు.**

**"మీ సంసారంలో మర్చిపోలేని సంఘటన ఒకటి చెప్పగలరా?"**

**"మూడు చెప్తాను. ఒకేసారి ఒకరితో కంటే ఎక్కువ మందితో ఛాటింగ్ ప్రమాదకరం. ఓ సారి నేను ఛాటింగ్‌లో పొరపాట్న 'ఇంట్లో ఎవరూ లేరు. పిల్లలతో తను పుట్టింటికి వెళ్ళింది. నేను ఒంటరిగా ఉన్నాను కాబట్టి మీరు రేపు రావచ్చు' అనే మెసేజ్‌ని మా ఆవిడకి టైప్ చేసాను. అది పెస్ట్ కంట్రోల్ ఆఫీస్‌కి పంపాల్సినది తప్పుగా తనకి టైప్ చేసానని నా ఒన్ జిబి లిమిట్‌తో మా ఆవిడ్ని నమ్మించలేక పోయాను.**

**మర్నాడు ఇంట్లో మందుల వాసన వేస్తోందా, లేదా అని చూడటానికి నా బావమరిదిని పంపించింది." సుబ్బారావ్ చెప్పాడు.**

"రెండోది?"

"ఓ సారి పెళ్ళాం ఫోన్ చేసి నాకు ఏడుస్తూ చెప్పింది, తను నా మీద అనవసరంగా పోట్లాడినందుకు పశ్చాత్తాప పడుతున్నానని... ఇక మీదట నేను చెప్పినట్లు విని, నాతో పోట్లాడనని, వంట శ్రద్ధగా చేస్తానని, నాకు భార్యగా తగిన సేవ చేస్తానని, నా తల్లితండ్రులని అవమానించనని... ఆమె ఎవరి పెళ్ళామో కాని రాంగ్ నంబర్. కాని ఆ ఫీలింగ్ గొప్పగా అనిపించింది."

**"మూడోది.** నా భార్యకి ఐదు నిమిషాల క్రితం తన హెయిర్ క్లిప్‌ని ఎక్కడ ఉంచిందో గుర్తులేదు. కాని ఐదేళ్ళ క్రితం గురువారం మధ్యాహ్నం 3.22కి నేను ఏం మాట్లాడానో గుర్తుంది.

**సుబ్బారావ్** మరో మూడు విషయాలు కూడా చెప్పాడు.

మొదటిది, 'భార్యంటే పెళ్ళికి మునుపు అమాయకురాలు. పెళ్ళయ్యాక ఆమే నాయకురాలు.' అని...

రెండోది...

**"ఏ** ఆడదానికైనా...

మంచి మగాడు ఆమె తండ్రి.

బాగా బాధపడే వ్యక్తి ఆమె సోదరుడు.

ప్రపంచంలోనే బాగా అందమైనవాడు ఆమె కొడుకు.

అతి అదృష్టవంతుడు, ఆనందంగా జీవించే వాడు ఆమె సోదరి భర్త.

తనకి కృతజ్ఞతగా ఉండాల్సిన మగాడు ఆమె అల్లుడు.

కాని అత్యంత స్వార్థపరుడు, వెధవ, హృదయం లేని పనికిమాలిన వాడు ప్రపంచంలో ఆమె భర్తే."

**"ఇక** మూడోది భార్యలు రెండు రకాలు. మొదటి రకం భార్య తన భర్త చెప్పేది విని, అతని ఆలోచనలని అర్థం చేసుకుని, అతనితో ఎప్పుడూ ప్రేమగా ప్రవర్తిస్తూంటుంది. భర్తకి కోపం వచ్చినా నవ్వుతుంది. రెండో రకం భార్య దానికి వ్యతిరేకం. నా భార్య రెండో రకం అనుకోండి."

**"మీ** ఆవిడ మీ మాట వింటుందా?" ఆ జర్నలిస్ట్ అడిగాడు.

"ఈ ప్రపంచంలో ఓ ఆడది కేవలం ఇద్దరి మాటలనే వింటుంది. వారు టైలర్, ఫొటోగ్రాఫర్." సుబ్బారావ్ చెప్పాడు.

**"పరమాత్మ** మీద మీకు నమ్మకం ఉందా?" ఆ జర్నలిస్ట్ అడిగాడు.

"ఉంది... నలుమూలలా మంచి భార్యలు దొరకుతారని పరమాత్మ వాగ్దానం చేసాడు. తర్వాత భూమిని గుండ్రంగా చేసి నవ్వుతూనే ఉన్నాడు." సుబ్బారావ్ చెప్పాడు.

"భర్తంటే?"

"ఆఫీస్‌లో బాస్. ఇంట్లో దాసు." సుబ్బారావ్ జవాబు చెప్పాడు.

"భర్తంటే?" అతను సుందరిని అడిగాడు.

"రాత్రుళ్ళు తలుపుకి గడియ పెట్టించి, పగలు గుండెల్లో దడ పుట్టించేవాడు. పసుపు తాడుని ఉరి తాడుగా మార్చేవాడు. రాత్రి ఇచ్చే

వాగ్దానాలని పగలు మరిచేవాడు." సుందరి చెప్పింది.

**"మా** పాఠకులకి వైవాహిక జీవితం విజయవంతం చేసుకోడానికి ఏం చెప్పదలచుకున్నారు?" ఇంట్రవ్యూ చివర్లో అడిగాడు.

"చదరంగం భార్యభర్తల గురించి చక్కగా వివరిస్తుంది.

రాజు ఓసారి ఒకే అడుగు వేయాలి. కాని రాణి ఎటు వైపు ఎన్ని అడుగులు కావాలంటే అన్ని వేయచ్చు. ఇంకోటి కూడా చెప్తాను. ప్రేమ గుడ్డిది. పెళ్ళి అంధత్వాన్ని రూపుమాపేది." సుబ్రావ్ చెప్పాడు.

**తర్వాత** సుందరిని అతను ఇంట్రవ్యూ చేసాడు.

✦ భార్యలకి ఇబ్బందికరమైన సమయం?
ఉదయం అలారం మోగే సమయం.

✦ భార్యలు తీసుకునే కష్టమైన నిర్ణయం?
బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌కి ఏం వండాలో నిర్ణయించడం.

✦ భార్యలకి కష్టమైన ప్రయాణం?
వంట గదిలోకి వెళ్ళడం.

✦ భార్యలకి అతి ఆనందకరమైన సమయం?
పిల్లల్ని భర్త చూసుకుంటూంటే ఫ్రెండ్స్‌తో షాపింగ్‌కి వెళ్ళడం.

✦ భార్యలకి అతి విచారకరమైన సమాచారం?
పని మనిషి రావడం లేదని తెలీడం.

✦ భార్యలకి అతి ఆనందకరమైన విషయం?
పావు కిలో బరువు తగ్గానని తెలియడం.

✦ భార్యలకి కష్టమైన పని?
భర్త ఆఫీస్ నించి ఎప్పుడు ఇంటికి వస్తాడో తెలుసుకోగలగడం.

**"మీరు** ఎప్పుడైనా విడాకుల గురించి ఆలోచించారా?" సుందరిని అడిగాడు.

"లేదు. హత్య? ఎస్... చాలా సార్లు ఆలోచించాను." సుందరి చెప్పింది.

**"నేను** మా వారిని దేవుడిగా భావిస్తున్నాను." సుందరి ఆ జర్నలిస్ట్‌కి చెప్పింది.


"మా ఆవిడతో అదే నాకు తల నొప్పిగా ఉంది." వెంటనే సుబ్రావ్ చెప్పాడు.

"అంత మంచి భార్య దొరికినందుకు సంతోషించక తల నొప్పి అంటారేమిటి?"

"చీరలు, నగలు, ఖరీదైన సామానుని వరాలుగా ఇవ్వమని ప్రాణం తోడేస్తుంది." సుబ్రావ్ వివరించాడు.

**"ప్రపంచం**లోని టాప్ టెన్ అబద్ధాల్లో మొదటిది ఇన్నేళ్ళ కాపురం చేసాక నాకు అర్థమైంది. 'రెండు నిమిషాల్లో రెడీ అవుతాను' అని భార్య చెప్పే మాటలు." సుబ్రావ్ చెప్పాడు.

"అది కాదు. రెండు నిమిషాల్లో ఇంటికి వస్తున్నా' అని భర్త చెప్పే మాటలు టాప్






అబద్ధం." వెంటనే సుందరి చెప్పింది.

**ఆ** జర్నలిస్ట్‌ని సుబ్రావ్ అతని వైవాహిక జీవితం గురించి ప్రశ్నించాడు.

అతను చిన్నగా నిట్టూర్చి జవాబు చెప్పాడు.

"కొందరికి ప్రపంచంలోని అదృష్టం అంతా కలిసి వస్తుంది. నాలాంటి కొందరికి అసలు అదృష్టమే ఎన్నడూ తలుపు తట్టదు. నా మొదటి భార్య మా అపార్ట్‌మెంట్ వాచ్‌మేన్‌తో లేచి పోయింది."

"అయ్యో!... రెండో భార్య?" సుబ్రావ్ అడిగాడు.

"లేచిపోలేదు." అతను జవాబు చెప్పాడు.

**"ఇప్పుడు** మీరు చెప్పిందంతా టివిలో మాట్లాడితే బావుండేది." సుందరి చెప్పింది.

"ఏం? అంత బాగా మాట్లాడానా?" సుబ్రావ్ గర్వంగా అడిగాడు.

"కాదు. మ్యూట్ బటన్‌ని నొక్కేదాన్ని." సుందరి జవాబు చెప్పింది.

**"తాతయ్య!** అమ్మమ్మ మీద నీ అభిప్రాయం ఏమిటి?" పద్దెనిమిదేళ్ళ మనవరాలు అడిగింది.

"నా భార్య చాలా అనుకూలవతి. నేను కష్ట పడటం అస్సలు చూళ్ళేదు. అందుకే వంటలో నాకు సాయపడుతూంటుంది." సుబ్రావ్ చెప్పాడు.

**"పెళ్ళి** వల్ల కలిగే ఇబ్బంది ఏమిటి తాతయ్యా?" పెళ్ళికి ఎదిగిన మనవడు అడిగాడు.

"ప్రధానమైన ఇబ్బంది... ఒకే జీతంతో పెళ్ళాన్ని, ప్రభుత్వాన్ని పోషించడం." సుబ్రావ్ జవాబు చెప్పాడు.




**"ఇన్నేళ్ళ** నీ వైవాహిక జీవిత రహస్యం ఏమిటి తాతయ్య?"

"పక్క మీదకి ఎన్నడూ కోపంగా వెళ్ళం."

"గొప్ప పద్ధతి."

"నేను అలా ఎక్కువ రోజులు మేలుకుని ఉన్నది ఐదు రోజులు." సుబ్రావ్ చెప్పాడు.

**"నేను** ఒకప్పుడు ఈ ప్రపంచంలో అత్యంత అదృష్టవంతుడ్ని. అవసరానికి మించిన జీతం, ఆరు నెలలు ఓ రోజు వేసుకున్న డ్రెస్ మర్నాడు వేసుకోకుండా ఆర్నెల్లు వేసుకునేందుకు బట్టలు, ఎప్పుడు కావాలంటే అప్పుడు శెలవ పెట్టే స్వేచ్ఛ ఉండేవి. అకస్మాత్తుగా నా అదృష్టం మొత్తం తారుమారైపోయింది." సుబ్రావ్ చాలా దుఃఖం గా చెప్పాడు.

"ఏమైంది తాతయ్యా?" మనవరాలు అడిగింది.

"నాకు పెళ్ళైంది." సుబ్రావ్ వివరించాడు.

**"మీ** అమ్మమ్మకి చెవుడు." సుబ్రావ్ చెప్పాడు.

"అలా అని నాకు అనిపించలేదే?" మనవలు చెప్పారు.

"వాదించేప్పుడు మాత్రమే చెవుడు వస్తూం టుంది. నేను చెప్పేది ఆ సమయంలో విన పడదు." సుబ్రావ్ వివరించాడు.

**భర్త** మీద తన అభిప్రాయాన్ని సుబ్రావ్ ఇలా చెప్పాడు.

"హీటెడ్ గోల్డ్ ఈజ్ కాల్డ్ ఆర్నమెంట్. బీటెన్ కాపర్ ఈజ్ కాల్డ్ వైర్. కంప్రెస్డ్ కార్బన్ ఈజ్ కాల్డ్ డైమండ్. హీటెడ్, బీటెన్, కంప్రెస్డ్ మేన్ ఈజ్ కాల్డ్ హజ్బెండ్."

**"తాతయ్యా!** ఇన్నేళ్ళు చిలకాగోరింకల్లా

కాపురం చేస్తున్నారంటే మీకు ఇదెలా సాధ్యం అయింది?" వాళ్ళు అడిగారు.

"పెళ్ళైన రోజే మేమిద్దరం ఓ ఒప్పందానికి వచ్చాం. ఇండియాలో ఎన్నికల్లో ఏ పార్టీ గెలిస్తే బావుంటుంది, పెట్రోలు ధరలు ఎంతకి తగ్గాలి, స్విస్ బేంక్‌లోని నల్ల ధనాన్ని వెనక్కి ఎలా తీసుకురావాలి లాంటి పెద్ద పెద్ద విషయాలకి చెందిన నా నిర్ణయాల్లో ఆవిడ వేలు పెట్టకూడదు. నా జీతం ఎలా ఖర్చు చేయాలి, ఏ కారు కొనాలి, ఎలాంటి ఫ్రిజ్ కొనాలి లాంటి చిన్న చిన్న విషయాల్లో నేను తల దూర్చ కూడదు అని నిర్ణయించుకున్నాం." సుబ్రావ్ వివరించాడు.

**"మా** వైవాహిక జీవితం సజావుగా సాగడానికి ఇంకో చిట్కా. మా ఆవిడకీ, నాకూ ఎప్పుడూ ఏకాభిప్రాయమే. తప్పు నాదే అని ఒప్పుకుంటాను. 'అవును. నిజమే' అని తను ఒప్పుకుంటుంది." సుబ్రావ్ చెప్పాడు.

**"నా** జీవితం బాలేదు. ఎందుకంటే నా చిన్నప్పుడు పెద్ద వాళ్ళ మాటని వినే వాడిని. ఇప్పుడు చిన్న వాళ్ళ మాటని వినాల్సివస్తోంది." సుబ్రావ్ ఓ మనవరాలకి చెప్పాడు.

**"మీ** జీవితంలో తారసపడే ముఖ్యమైన వారితో ఎలా మాట్లాడాలో చెప్తాను వినండి.

తల్లితో ప్రేమగా... తండ్రితో గౌరవంగా... సోదరులతో హృదయపూర్వకంగా... అక్కచెల్లెళ్ళతో ప్రేమగా... పిల్లలతో ఉత్సాహంగా... మిత్రులతో ఆనందంగా... అధికారులతో మర్యాదగా... కస్టమర్స్‌తో నిజాయితీగా... రాజకీయ నాయకులతో జాగ్రత్తగా... తోటి పని వారితో మన్ననగా... దేవుడితో భక్తిగా మాట్లాడాలి... *భార్యతో... నో.నో. మాట్లాడకూడదు. నిశ్శబ్దంగా ఉండి, ఆవిడ చెప్పేది వినాలి."* సుబ్రావ్ చెప్పాడు.


**తన** మనవలు, మనవరాళ్ళతో సుందరి చెప్పింది. –"మా పెళ్ళైనప్పటికీ, ఇప్పటికీ మీ తాతయ్య బాగా మారార్రా."

"ఏం మారారు?" వాళ్ళు ప్రశ్నించారు.

"పెళ్ళైన కొత్తల్లో నా కంట్లోంచి చుక్క నీరు కారినా చూడలేపోయే వారు."


"ఇప్పుడు?"


"నా కంట్లో కన్నీరు చూడని రోజుని చూడలేకపోతున్నారు." సుందరి వివరించింది. **(సశేషం)**







# ఏడు నవ్వులు



ఇరవై మందికి అనుమతి ఇస్తే... వాళ్ళని తీసుకుని రావడానికి
ముప్పై మంది వచ్చి బయట ఉన్నారు సార్..


వరం అడిగినప్పుడు వాటితో పాటు
ఆయుష్షును పెంచమని అడగాలిగా


'టీచర్స్ డే' రోజున కూడా అన్నయ్యగారు
అలా 'డల్'గా ఉన్నారేం...
SEP 5
TEACHER
గత సంవత్సరం, ఇదే రోజు
స్టూడెంట్స్ వచ్చి ఎన్నో 'గిఫ్ట్స్'
ఇచ్చారు.. కరోనా పుణ్యమాని
ఇపుడు అన్నీ ఆన్‌లైన్
గ్రీటింగ్సేనంట....


మాస్క్ లేకుండా బైటకొస్తే, ఫైన్ వేస్తున్నారుగా.
ఇలా తప్పలేదు!!


మా నాన్న నా హోం వర్కు సరిగ్గా
చేయలేక పోతున్నాడని
ట్యూషన్ పెట్టించా..


మీరలా ఎదురు చూడటం శుద్ధ వేస్ట్ సార్
కవర్లు రెడీ చేసి కబురంపితే
అప్పుడొచ్చి కవరేజి ఇస్తారు..


లాక్ డౌన్లో మన టీవీ సీరియల్ 'హీరోయిన్' కొవ్వు చేసినట్టుంది!
ఈ అమ్మాయిని తల్లి క్యారెక్టర్ లోకి మార్చి, వేరే హీరోయిన్ని బుక్ చేయవయ్యా!
Asst. Director
TV Script
Director



కథ

# రోడ్డు గుంతలు... మూర్తి గంతులు

అవ్వారు శ్రీధర్ బాబు
8500130770

**బం**డి మీద పోతూ సినీ వాల్ పోస్టర్లు ఇక చూడకూడదు అని నిర్ణయించుకున్నాడు మూర్తి. ఇలా చాలాసార్లు నిర్ణయించుకున్నాడు లెండి గతంలో.

ఇలా వాల్ పోస్టర్లని చూస్తూ... ముందు ఆటోని వెనక నుండి ఢీ కొట్టినప్పుడు ఆటో డ్రైవర్ వాడిన సంస్కృత పదజాలం అప్పుడప్పుడు నిద్రలో ఉలిక్కి పడేటట్లు చేస్తుంది... అయినా 'పుట్టుకతో వచ్చిన బుద్ధులు పుడకలతో కానీ పోవు' అన్న సామెత ఉందిగా... రంగు రంగుల వాల్ పోస్టర్ చూస్తే చాలు, మూర్తి కళ్ళు చొంగ కార్చుకుంటూ చూస్తాయి. వెనువెంటనే బండో, కారో, ఆటోనో, సదరు యజమాని నుండి మంగళ హారతి తప్పదు మూర్తికి. కానీ ఈసారి ఎవరూ తిట్టలేదు, అయినా కూడా సీరియస్ గానే ఇక చూడను అని నిర్ణయించుకున్నాడు.

అర్రే... అదేంటి...తిట్టించుకున్నా కరగని గుండెకు ఏమైంది...! అన్న సందేహం మీకు రావొచ్చు . (అఫ్కోర్స్ నాకు కూడ వచ్చింది అనుకోండి). కానీ కొన్నింటికి రీజన్లు ఉండవు. అలా ఫాలో అయిపోవాలంతే... సరే ఇప్పుడు తీసుకున్న నిర్ణయానికి ఎన్ని రోజులు కట్టుబడి ఉంటాడో తెలియదు కానీ, ఈ గట్టిగా అనుకో వడం ఎందుకో చూద్దాం....

ఉదయాన్నే మంచం దిగగానే ముక్కు జిల పుట్టింది మూర్తికి. చేత్తో ముక్కుని బరబరా గొక్కోగానే ... సెల్ ఫోన్లో...టీవీలో... పదేపదే చెప్పే కరోనా విషయం గుర్తుకొచ్చింది. అదిరిపడి లేచి అద్దంలో చూసుకున్నాడు, వెంటనే చేతులను.... మొహాన్ని గబగబా సబ్బుతో కడిగేసుకొని, మళ్ళీ అద్దంలో చూసు కున్నాడు. లేవగానే రెండు సార్లు సొంత మొహాన్ని అలా చూసుకునే సరికి... ఇంకేముంది..జరగాల్సిన అనర్థం జరిగిపోతుందిగా... మామూలుగానే ఏదైనా అనర్థం జరిగితే... ఏరా లేవగానే ముఖాన్ని అద్దంలో చూసుకున్నావా అని ఆట పట్టిస్తుంటారు కదా... మరి మూర్తి రెండుసార్లు చూసు కున్నాడాయే... ఏం జరిగిందో చూద్దాం!


రోజూలాగే అలవాటు ప్రకారం ఆఫీస్‌కి లేట్‌గా రెడీఅయి బయలుదేరాడు హడావిడిగా.


అలవాటు ప్రకారం వాల్ పోస్టర్లు చూడమని మనసు ఘోషించింది. మరీ దాన్నంత బాధపెట్టడం ఎందుకని... రోజూలాగానే అలవాటు ప్రకారం ఓ కన్నేశాడు.

మన రోడ్డు సంగతి తెలిసిందే కదా...హీరోయిన్ డ్రెస్‌కి ఉన్న చిల్లుల్లా రోడ్డంతా గుంతలే... పాపం యజమాని వాల్ పోస్టర్లను ఆస్వాదిస్తు న్నాడు, అని తెలియని బండి... రోడ్డు మధ్యలోనే ఉన్న చిన్న సైజ్ గుంతలోకి దొర్లింది.

అన్నట్లు మన మూర్తి బైక్ భలే తోలుతాడండోయ్.. తానొక గొప్ప బైక్ రైడర్ అని తన విశ్వాసం. గుంతలోకి దొర్లినా అత్యంత చాక చక్యంగా కంట్రోల్ చేసిన తన సామర్థ్యానికి తానే భుజం తట్టుకున్నాడు.

'నేను కాబట్టి ఈ మహానగరంలో... పద్మవ్యూహం లాంటి ట్రాఫిక్‌లో






శరీర భాగాలు మిస్ అవకుండా బండిని నడిపి ఇంటికి చేరుతున్నాను' అని ఫీలింగ్.

ఇక ప్రస్తుతానికి వద్దాం... రోడ్డు వేసిన వాళ్ళని నోటి కొచ్చినట్లు తిట్టి ... నేను కాబట్టి కంట్రోల్ చేయగలిగాను, మిగతా వాళ్ళ పరిస్థితి ఏంటి? అని మిగతా వాహనదారులపై జాలిపడ్డాడు.


అంతవరకు బాగుంది కానీ తను తప్పించుకున్న గుంత వైశాల్యము, లోతు పరిశీలిద్దాం అని వెనక్కితిరిగి చూశాడు.

సరిగ్గా మూర్తి అప్పుడే పప్పులో కాలేశాడు.

రోడ్డుకి ఫీలింగ్స్ ఉండవా?...ఎంత మంది ఆ గుంతలో పడి కాళ్ళో చేతులో ఇరగ్గొట్టుకోలేదు! మూర్తి తప్పించుకునే సరికి ప్రెస్టేజ్ ఫీల్ అయింది. అప్పుడే మన మూర్తి వెనక్కి చూశాడు. వెనక గుంతను కొలిచే టైమ్‌లో ముందు గుంతను చూడటం ఏమారాడు.

అబ్బా ఛాన్స్ దొరికింది అంటూ ఎగిరి గంతేసింది రోడ్డు. మీసం మెలేసి, తొడ గొట్టింది. ఇంకేముంది... మూర్తి బ్యాలెన్స్ తప్పి గుంతలో సెటిల్ అయ్యాడు.

అయ్యో అంటూ... పక్కన వాళ్ళు చేతులు పట్టుకుని లేపుతుంటే... జన జీవన స్రవంతి లోకి వచ్చాడు.




అపుడే ఓ పెద్దాయన 'గుడ్ మార్నింగ్ హావ్ ఏ హాపీ డే' అని విష్ చేశాడు.

మూర్తికి ముసలాయన పీక పిసికేద్దామన్నంత కోపం వచ్చింది కానీ చేతులు పక్క వాళ్ళ చేతుల్లో ఉండే సరికి ఆ ఆలోచన విరమించికొన్నాడు.

ఓ కాలేజీ కుర్రోడు, బండికి బ్రేక్ వేసి "చూసుకొని పోవాలి బ్రదర్" అనేసరికి మూర్తికి జీవితం మీద విరక్తి కలిగింది.

రోడ్డు పక్కన గంపలో పండ్లు అమ్ముకునే ఆమె "ఈ ముదనష్టపు రోడ్డులో నేరుగా చూసి పోవాలి నాయనా! సుట్టు పక్కల సూత్తా పోతే కట్టం" అంటూ ఓ ఉచిత సలహా పడేసింది.

ఆమె కేసి ఓ వెర్రినవ్వు నవ్వి పక్క వాళ్ళ సహాయంతో లేచి నిలబడ్డాడు.

బండిని కూడా ఎవరో లేపారు.


భోరున ఏడుస్తున్న బండి మీద అనునయంగా చేతులు వేశాడు.

'చేసిందంతా చేసి ఇపుడు అనునయంగా చేతులేస్తాడా!' అనుకుంది బండి.

ఇంత జరిగాక మరి అంత నిర్ణయం తీసుకోకుండా ఉంటాడా మనిషి అన్నవాడు...!

మరి మా మూర్తీ మనిషేగా... అందుకే ఆ సీరియస్ నిర్ణయం తీసుకున్నాడు.

ఎంతకాలం ఆ నిర్ణయాన్ని కాపాడుకున్నాడు అన్నది కాలమే సాక్ష్యంగా ఉంటుంది.


చిత్రహాసం
గాంధీ
మీకు అంత ద్రోహం చేశాడా.. మరైతే వాడికి మీరు తీసిన సిన్మా చూపించండి చచ్చూరుకుంటాడు వెధవ!
గాంధీ
ఇందాక మనం చూసిన సిన్మాలో ఇరవై ఏడో సీన్లో హీరోయిన్ మ్యాచింగ్ బ్లౌజ్ వేసుకోలేదు గమనించావా?
గాంధీ
నువ్వు కూడా నాలాగే ఆ సిన్మా చూసి తట్టుకోలేక చచ్చావన్నమాట!
హీరో కాలేకపోయాననే అతను- హీరోగా చేసిన సిన్మాలన్నీ ఫ్లాప్ అవుతున్నాయని ఇతను- బెంగతో అలా ఐపోయారు!
గాంధీ

# తర్కారావు కథలు



గంగాధర్ వడ్లమన్నాటి-9908445969

## అందుకే ఆమె రాలేదు

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**

"నీ చైల్డిష్ ఫ్రెండ్ షర్మిష అమెరికా నుంచి వచ్చింది సరే..." అని మధు ఇంకేదో చెప్పేంత లోనే- "మీ ఆంగ్లం మండిపోనూ...చైల్డిష్ ఫ్రెండ్ కాదండీ బాబూ... చైల్డ్‌హుడ్ ఫ్రెండు" నెత్తి బాదుకుంది లలిత.

"అదేలే! ఈరోజు తను మన కొంపకి రాబో తోంది సరే. కానీ తన కోసం నువ్వు ఇలా కాలు కాలిన పిల్లిలా గిరికీలు తిరుగుతూ, ఆమె ప్రతి కదలికనీ నాకు కామెంట్రీగా చెప్పడం మాత్రం ఏం బాలేదు. అక్కడికి నీ ఒక్కదానికే గొప్ప ఫ్రెండ్ ఉన్నట్టు." చిరాకు పడ్డాడు మధు.

"చిన్నప్పుడు నుంచి మేం బెస్ట్ ఫ్రెండ్స్... అప్పటికీ ఈ కరోనా టైంలో వద్దని నచ్చ చెప్పాను. కానీ ససేమిరా మీ ఇంట్లో సేమ్యా పాయసం తినాల్సిందేనని వస్తోంది" అని చెప్పి... "అబ్బా! ముందు మీరా వెధవ సిగరెట్ ఆపండీ. దగ్గొస్తోంది. ఊపిరి ఆడ్డంలేదు. అది వచ్చి వెళ్ళే గంట సేపైనా ఆ సిగరెట్ ఆపండీ. అసలే దానికి ఆరోగ్యంపై శ్రద్ధ జాస్తి." అంది.

మరికొంతసేపటికి... షర్మిష ఫోన్ చేసి లలితతో కొంతసేపు మాట్లాడుతూనే సడన్‌గా నేను రావడం లేదు లలితా! గెట్ వెల్ సూన్ అని మెసేజ్ పెట్టింది.

ఆ మెసేజ్ చూసిన లలితకి ఏమీ అర్థం కాలేదు. విషయం కనుక్కుందామని మళ్ళీ ఫోన్ చేసింది. ఆమె ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

లలితకి ఓ క్షణం అంతా గందరగోళంగా అనిపించింది. విషయం మధు చెవిన పడేసి, తను డీలా పడింది.

మధు ఆలోచనతో కుస్తీ పడుతూ- "ఆమె కారు డోరు తీసినప్పట్నుంచి, ఆఖరికి మన ఏరియా బారు సందు తిరిగినప్పటి వరకు వచ్చేస్తున్నానోచ్ అంటూ ఉత్సాహంగా సందే శాలు పెట్టి... సడెన్‌గా తూచ్ నేను రాను అంటూ మెసేజ్ పెట్టిందంటే... కొంపదీసి మన ఏరియా బారు దగ్గర తాగి వాలిపోలేదు కదా!" నసిగాడు అనుమానంగా.

"ఛ! అలయ్యుండదు. చెప్పానుగా ఆరోగ్యం పై దాని శ్రద్ధ పెద్దది!" చెప్పింది లలిత.

"అయితే ఒకటనిపిస్తోంది. ఆమె నీతో ఫోన్ మాట్లాడాక మాత్రమే ఆమె రావడం మాను కుంది. అంటే నువ్వు ఫోన్‌లో ఏదైనా తేడా పాడా మాట అని, ఆమె కడుపు మండేట్టు చేసి ఉండాలి. లేదా నీ మాటలు ఆమె అపార్థం చేసుకుని ఉండాలి." చెప్పాడు మధు.

"మీరంటే నాకు అనిపిస్తోంది... ఇందాక ఆమెతో ఫోన్ మాట్లాడేటప్పుడు ఇలా జరిగింది..." అని వివరించింది.

అలాగా అని ఇద్దరూ ఒకేసారి నవ్వేసారు.

"ఇప్పుడు చెప్పు! ఆమె ఫోన్ మాట్లాడేట ప్పుడు ఏం జరిగి ఉండవచ్చు. కాస్త దగ్గర దగ్గరగా చెప్పినా నీ జీతం పెంచేస్తాను".

"సింపుల్ సార్! హడావుడి చేసి మరీ రమ్మంటోంది. పైగా ఫోన్ మాట్లాడేప్పుడు ఏ అప్పు ప్రస్తావనో వినిపించి ఉంటుంది. దాంతో ఆ షర్మిష, లలిత అప్పు అడుగుతుందని భయ పడి ఉంటుంది. ఎందుకొచ్చిన రిస్క్ అని వెను దిరిగి పోయి ఉంటుంది.... అంతేనా సార్?!" అడిగాడు నమ్మకంగా.

"కాదు తమరి బొంద! క్లూ ఇచ్చినా నేల పాలుచేసావ్. అప్పు గురించే అయితే, గెట్ వెల్ సూన్ అని మెసేజ్ ఎందుకు పెడు తుందీ? ఇక జరిగిందేవిటంటే...లలిత ఫోన్ మాట్లాడేటప్పుడు మధు సిగరెట్ పొగ పడక, కాస్త దగ్గి, దగ్గి ఆయాసపడి, అతని సిగరెట్ వైపు చేయి చూపుతూ, దీని వల్ల నాకు ఊపిరి ఆడ్డంలేదు, ఆవిరి పడితే కానీ నాకు ఆక్సిజన్ అందేలా లేదు" అని మధు వంక ఎర్రగా ఉరిమి చూడగానే, చేతిలోకి సిగరెట్ ఆపేసి బయటపడేసాడు. ఇవన్నీ ఫోన్లో విన్న షర్మిష, ఏవిటి!! లలిత దగ్గుతోంది. ఆయాస పడు తోంది... పైగా ఆవిరి అంటోంది. మొదట్లో ఈ కరోనా టైంలో ఎందుకూ అని కూడా అంది. ఆమెకి కరోనా ప్రారంభ దశ అయిం టుందేమో అనే అనుమానంతో అపార్థం చేసుకుని రావడం మానుకుంది. అదీ అసలు సంగతి. నువ్వు దగ్గరగా కూడా చెప్పలేక పోయావు కనుక ఈసారి కూడా నీ జీతం పెంచడం జరగదు" అని తర్కారావు చెప్పగానే-

"మీ తర్కం మీదే కానీ నా తరపు అర్థం చేసుకోరు కదా...!" అనుకుంటూ అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు సుబ్బారావు.

**అనుబంధ పుస్తకం మీ కోసం**

19 వ పేజీ నుండి 34 వ పేజీ వరకు పేజీలు బయటకు లాగి
34వ పేజీలో గుర్తు పెట్టిన దగ్గర లోపలకు మడత పెట్టండి.
మడిచిన దగ్గర పిన్ కొట్టి పైన కట్ చేస్తే,
32 పేజీల ఒక పుస్తకం తయారవుతుంది.
**కార్టూన్ల గ్రంథాలయం మీ ఇంట ఏర్పరచుకోండి!**

మీకు నవ్వడం ఇష్టం కనుక

హాస్యానందం చదవాలి!!

స్వచ్ఛమైన నవ్వుకి...

అచ్చమైన చిరునామా

హాస్యానందం

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య పత్రిక

ఒక్కేడాదికి చందా జస్ట్ 300 రుపీస్....

రెండేళ్ళకి ఓన్లీ 500 రుపీస్!


G Pay Or PhonePe

9849630637





#8-215/4, Near Ramalayam, **YERRABALEM-522 503,**
Amaravathi. Ph: 9849630636.
email:hasyanandam.mag@gmail.com

# సెల్ఫీ



**పేరు:** అన్నం శ్రీధర్
**కలంపేరు:** బాచి
**పుట్టినతేది:** 13.05.1961
**నివాసం:** విజయవాడ
**వృత్తి:** న్యాయవాది, హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్

1975,1976 ల్లోనే కార్టూన్లు గీయడం మొదలెట్టినా, తొలికార్టూను, వెంకట్ అవార్డు కార్టూన్ల పోటీలో 1977లో ప్రశంసాపత్రం పొందింది. ఆంధ్రప్రదేశ్ క్రోక్విల్ అకాడమీలో మెంబర్‌గా ఉంటూ సీనియర్ కార్టూనిస్టులు స్వర్గీయ కాటూరిగారి వద్ద మెలకువలు నేర్చుకుని తెలుగులో అన్ని దిన, వార,పక్ష, మాస పత్రికలలో నా కార్టూన్లు అచ్చులో చూసుకున్నాను. అంతేకాకుండా నా కార్టూన్లు ఇంగ్లీష్, హిందీ, కన్నడ, తమిళ, మళయాల భాష పత్రికలలో, కొన్ని విదేశీ పత్రికలలో నా కార్టూన్లు పబ్లిష్ అయ్యాయి.

జ్యోతి, ఆంధ్రజ్యోతి, స్వాతి, ఆంధ్రభూమి పత్రికలు నిర్వహించిన పోటీల్లో నా కార్టూన్లు బహుమతులు పొందాయి. వాటితోపాటుగా బాపురమణ అవార్డు, తలిశెట్టి రామారావు అవార్డు, మళ్ళా జగన్నాథం అవార్డు, టైమ్స్ ఆఫ్ ఇండియా వారి బహుమతి ఇంకా ఎన్నో బహుమతులు అందుకున్నాను.

మన హాస్యానందం పత్రికలో నిర్వహిస్తున్న 'కింకారావం' శీర్షికతో పాటు పలు పత్రికలలో 'తీన్‌మార్', ఫామిలీ ఫన్', రాధారాంబాబు, వంటి శీర్షికలు నిర్వహించాను.


కార్టూన్ రంగంతోపాటు కథలు రాయటం, నాటకాలలో నటించటం కూడా నా ప్రవృత్తే. దాదాపు 50నాటకాలలో నటించిన అనుభవం మరియు 2009–10 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ ప్రభుత్వం నుండి నేను నటించిన 'బొమ్మలు చెప్పిన భజగోవిందం' నాటకానికి 'బంగారు నంది' అందుకున్నాను. నా కథలకు వివిధ పత్రికలలో పలుమార్లు బహుమతులు అందుకున్నాను.


హాస్యానందంతో నా అనుబంధం విడదీయరాని బంధం. గతంలో 'బాచి హాస్యానందం ప్రత్యేక సంచిక'గా రావటం నా అదృష్టమైతే, ఇప్పుడు నా కార్టూన్లతో 'బాచి అనుబంధం' తీసుకురావటం ఎంతో సంతోషంగా ఉంది.


ఇప్పటి వరకు నా కార్టూను సంకలనాలు 5 పుస్తకాలు 'బాచి కార్టూన్లు' పేరిట తీసుకువచ్చాను. మరొక్కసారి రాముగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటే...


–బాచి.












ఈ కరోనా పూర్తిగా పోగానే
నా అప్పు తీర్చేస్తానంటున్నాడు ఆ అప్పిగాడు..
అసలు కరోనా పోతుందంటావా..బావా!!



...ఇప్పుడు దేశం మొత్తం కరోనాతో యుద్ధం
చేస్తోంది..మీరు పోరాడవలసింది భర్తతో
కాదు.. కోవిడ్ 19 తో....





శుభోదయ
సూపర్ మార్కెట్
అబ్బే సరుకుల కోసం కాదండీ!
శానిటైజర్ కోసం వచ్చా!
శానిటైజర్లపై
18% GST


పది వెంట్రుకల కంటే తక్కువున్న కేసులన్నీ
మావాడే చేసి ట్రయినింగవుతున్నాడండి!!



డా॥ కేశవ్
స్పెషలిస్ట్
ప్రతినెలా క్రాఫ్ చేయించలేక ఛస్తున్నా డాక్టర్!! అసలు లోపల ఎంత జుట్టుందో ఆపరేషన్ చేసి తీసి పారేయాల... ఎంతవుద్దీ!?



కార్టూనిస్టులు నీమీద ఊరికే ఎందుకు దాడి చేస్తార్రా!? వాళ్ళ కార్టూన్ల మీద పేరు చెరిపేసి నీ పేరు రాసుకుంటే దాడి చేయరా!?





ఎడమ భుజం మీద సెగడ్డ లేచింది జాగ్రత్తగా చూసి పంచ్‌లు విసురు!! నీకు దణ్ణం పెడతా!!
BOXING



II టౌన్ పోలీస్ స్టేషన్
బాంకులో కోటి వున్నా పదిలక్షలే దోచుకెళ్ళాడంటే వాడెవడో బుర్రలేనోడేనని వీడిని అరెస్ట్ చేసి పట్టుకొచ్చాను సార్!!


ఒరేయ్ బాబిగా!! నీకు దమ్మంటే నువ్వు బయటకొచ్చి కార్టూన్లు గీయరా!! నాదగ్గర అద్దిరిపోయే ఐడియాలున్నాయ్!!
బాచి కార్టూనిస్టు


మనం కంటికి కనబడని వైరస్ కాబట్టి సరిపోయింది గానీ..లేకపోతే చైనానుండి బయటపడేవాళ్ళమే కాదు. మనల్నీపాటికే ఆనిపారేసేవాళ్ళు కదూ!?





'నన్నేం చేస్తారులే' అని మస్తీలో బయటకెళ్ళారుగా!!
CORONA LOCK DOWN
బయటకు వస్తే బాదుడే...


ఆ రెండింటి మధ్య అంతకంటే భౌతిక దూరం పెట్టడానికి అవకాశం లేదంటావా!?



అమ్మాయి పెళ్ళీడుకొచ్చింది..
సంబంధాలు చూడమంటే ఆయనకి
అసలు చీమకుట్టినట్లు కూడా
లేదు పిన్నీ!!


నా కోసమే వచ్చావు..బాగానే
వుందిగానీ... నీ ఆయుషు ఇంకో గంటకు
మించిలేదు...అది చూసుకో!





... లంక అయిపోయింది
నేపాల్ బయలుదేరాడు!!
రాముడు నేపాల్ లోనే పుట్టాడు
...ఓలీ.


.... నిజమే సార్ రాత్రి దొంగలు పడ్డప్పుడు
మా టైగర్ అరవలేదు...అప్పుడది మాస్కు కట్టుకుని
పడుకుంది..!!




నీటి కుళాయిల వద్ద
ఆడవారు జుట్లు పట్టుకొని తగవు
లాడుకొనుట వలన..జుట్లుతో
నీళ్ళు పట్టుకొనుట నిషేదిస్తూ
గ్రామ పంచాయితో
తీర్మానం చేయడమైనది
...సర్పంచి
గ్రామ పంచాయితి..


మీలో పరాశరుడు
ఎవర్రా!?
అడవుల నరికివేత





....విజయనగరం వెళ్లాలా!?
అలా నేరుగా ఒరెండు నెలలు నడిస్తే
వచ్చేస్తుంది..వెళ్ళు!!
HYD 20 KM
మళ్ళీ లాక్‌డౌన్...

కరోనాకి ముందునుండి కూడా
ఆయన భౌతికదూరం పాటిస్తున్నారు అందుకే
మాకు పిల్లల్లేరు పిన్నీ!!




మారూట్‌లో సిటీ బస్సులు కూడా లేవు.. పెట్రోలు రోజూ పెరిగిపోతుందిగా... మా ఆవిడని వాళ్ళాఫీసులో దించేసి నేనాఫీసు కెళతా!!



పెట్రోలు కొట్టించలేక వాకింగ్‌కి తోసుకెళ్ళి తోసుకురావడానికి దీన్ని వాడుకుంటున్నా బావా!!
క్రమం తప్పకుండా పెరుగుతున్న పెట్రోల్ ధరలు







మన సినిమాకి అద్దిరిపోయే టైటిల్ దొరికింది సార్!! 'కలిసి వుంటే కలదు కరోనా'!!
కరోనా మూవీస్
డైరెక్టర్...




ఆ కరోనా పాపిని ఆ శానిటైజరులో బాగా మరిగించండి!!



ఆంటీ !! ఒకప్పుడు శానిటైజరు
తీసుకురమ్మని చెప్పింది మమ్మీ !! ఒక రెండు
రోజుల్లో యిచ్చేస్తుందట !!



ట్రీట్‌మెంటు సగంలో వున్నారు కాబట్టి 'భౌతిక
దూరం' కుదరదు... 'భౌతిక దగ్గర'
పాటించాల్సిందే !!
కుబేల సంతాన
సాఫల్య కేంద్రం





మునికృష్ణ
LDC..
ఈ లాక్‌డౌన్ మూడు నెలలు
అడవికిపోయి తపస్సు చేసుకుని ఓ
నాలుగు వరాలు తెచ్చుకున్నారు పిన్నీ!


ఇంటర్వ్యూ
నాకింకా పెళ్ళి కాలేదు కాబట్టి
లైఫ్ పార్టనర్ కాలమ్‌లో 'శానిటైజర్'
అని రాశా !!


వెంట్రుకకి వెంట్రుకకి మధ్య
భౌతిక దూరం పాటిస్తూ కటింగ్
చేయాలి ఎంతవుద్దీ!?



మీవారు మావారు ప్రాణ స్నేహితులవడం వలన
ఏది కొన్నా రెండు కొని మనల్ని చంపేస్తున్నారు!!





అలాంటిదేమీ లేదు పిన్నీ!! ఆయనేది కొన్నా
రెండు కొంటారు.. అందుకే ఒకటి దానికిచ్చాను!!


గృహప్రవేశానికి మంచి ముహూర్తం
కావాలంటే.. కొత్తగా ఇల్లు కట్టుకున్నావేమోనని
పొరబడ్డాను కదరా దొంగ గాడిదా!!



ప్రజల్లో కరోనా మీద బొత్తిగా అవగాహన లేదు!! ఒక్కడు కరోనాతో వస్తే పదిమందికి అంటించి పోతున్నాడు... లేకుండా వస్తే వాడు తగిలించుకు పోతున్నాడు...
EMERGENCY


పేషెంటు అడ్మిట్ అయిన తర్వాతే ఈ రూంకి గోడ కట్టి చిన్నడోర్ పెడతాం.. వాడే డైట్ పాటించి బయట పడాలి!!
27





నా పెళ్ళయ్యే వరకు నీవడిలో యిలాగే వుండి పోవాలని వుంది..రాణీ!!



ఓ రెండు యూనిట్లు కరెంటు అప్పివ్వు పిన్నీ.. మాకు పవర్ రాగానే యిచ్చేస్తా!!


మావా!! బాంకుల్లో సిసి
కెమేరాలు పెడుతున్నారంట... తల
సక్కంగా దువ్వుకొని పౌడరు
రాసుకెళ్ళు...


ఈ 'జీలకర్ర బెల్లం'
జాగ్రత్తగా వుంచండి..., రేపు
పులుసులో వేసుకుందాం.!!





కూరలో ఉప్పు చాల్లేదు..
కారం చాల్లేదంటూ యితరుల
విషయాల్లో జోక్యం చేసు
కోవడం సభ్యత కాదు..


...పుట్టి బుద్ధెరిగాక
రాత్రి పూట పడుకోవడం
యిదే మొదటి
సారొయ్!!



ఇది లంచ్ టైము ఓ గంట
అలా వెయిట్ చేయండి
తీసుకుంటాను...
ధర్మం


విశ్వనాథ సత్యనారాయణ
గారి 'వేయి పడగలా'!? అంత
టైం ఎక్కడ చచ్చింది..
బావగారూ!! ఓ రెండు
పడగలు చదివానేమో!!





నేనడిగితే మావాళ్ళెవరూ చెప్పడం లేదు..
మన ఫస్ట్ నైటెప్పుడండీ?!



ఒక్క పెగ్గుకే మీఆవిడని మరచి
పోయావా! అదృష్టవంతుడివోయ్!!
నేనావిడని మరచిపోవాలంటే
ఫుల్ లాగాల్సిందే!!



నాకు తెలుసులేవోయ్.. నీదగ్గర అన్ని పేపర్లూ వున్నాయని...బ్యాక్ టైర్‌లో గాలితక్కువగా వుందిగా...!!


నువ్వేమీ కంగారు పడకే... ఆయన కళ్ళడాక్టరు కదా! ఎవర్నైనా అలాగే కళ్ళలో కళ్ళు పెట్టి చూస్తారు.
డా॥ నయన్ కంటి డాక్టర్





ఐదు పదుల యాభై నిజమే సార్... జియస్‌టీ కూడా కలిపి అరవై అని చెప్పా!!


వేరే మార్గమే లేదు డాక్టర్! వేసేయమంటారా!?


చెత్తలారీ వచ్చిందిగానీ.. ఈరోజైనా
మన ఫ్రిజ్ శుభ్రం చేస్తుందేమో మీఅమ్మని
అడుగు!?
బాచి



మీ అబ్బాయిగారు స్వీట్లు
పంపారమ్మా!! వారి కుక్క బర్త్‌డే
చేశారట ఈరోజు!!
వృద్ధాశ్రమం
బాచి




డైరెక్ట్
SI of Police
ఆ కనిపించని నాలుగో
సింహమే మాఁవిడ!!
బాచి



ఏరా!! జీపీయస్ సరిగా పెట్టావా!?
చంద్రుడి మీదకొచ్చినట్లున్నామురా!!


డా॥ వితరణ్ MBBS.,
నీకు మందులు కొనే స్థోమత లేదంటున్నావు కాబట్టి ఈమాత్ర మూడుపూట్ల వారంపాటు వాసన చూసి పడుకో!!
బాచి


ఒక్కో వెంట్రుకకి ఎంత తీసుకుంటావ్!?
బాచి



Fold here


చూడు బాబు.. విజయవాడకి ఎటు వైపు వెళ్ళాలి!?
బాచి


నాకు నా బాల్యం కావాలని అడిగా బాబాయ్!! యిదిచ్చి మాయమయ్యాడు ఆ దేవుడు....!!
బాచి




కథ

# క. కా. కి

కలవల గిరిజా రాణి
9959948223

**రా**త్రి పదింటప్పుడు.. కిరీటి సెల్ఫోను రింగయింది.
'ఈ టైమ్‌లో ఎవరబ్బా చేసింది' అనుకుంటూ నెంబర్ చూసేసరికి... అమెరికా నుంచి మోహన్ ఫోను. లిఫ్ట్ చేసి...

"హలో... మోహన్! ఎలా ఉన్నావురా? తెల్లారిందా మీకు?" అంటూ పలకరించాడు కిరీటి.



"హలో! బానే ఉన్నాం రా! నువ్వు ఎలా ఉన్నావు? ఔనూ... నాకో న్యూస్ తెలిసింది. నిజమేనా?.. నీ పేరు ఇక నుంచీ 'క.కా.కి' కాదట కదా! నాకు చెప్పనేలేదు." అన్నాడు మోహన్.

"అఁ!.. ఏవుందిలేవోయ్ ఇందులో చెప్పడానికి!" కాస్త నిరాసక్తంగా అన్నాడు కిరీటి.

" ఏంట్రా! అంత నీరసంగా చెపుతున్నావు? నీకు పెళ్ళి అయిందన్న వార్త ఎగిరి గంతేసి, నేను అడక్కుండానే చెపుతావేమో అనుకున్నా! ముదిరిపోయిన బెండకాయ', 'కళ్యాణం కాని కిరీటి' (క.కా.కి) అనే బిరుదుల నుంచి విముక్తి పొందావని సంతోషించాను. అసలు నాకు చెప్పకుండానే చేసేసుకున్నావని కోపం కూడా వచ్చింది... ఇప్పుడేమో ఏవుందిలే ఇందులో చెప్పడానికి అంటున్నావు... ఏమైందిరా? ఏదీ.. చెల్లాయ్‌ని పరిచయం చెయ్యి!" అనేసరికి...

"తన పేరు సుభద్ర... ప్రస్తుతం ఇక్కడ లేదు. ఆషాఢమాసం కదా! పుట్టింట్లో ఉంది. తర్వాత పరిచయం చేస్తాలే.!" అన్నాడు కిరీటి.

"అదా సంగతి! నీ నీరసానికి అర్థం తెలిసిందిలే... నెల్లాళ్ళేగా ఎంత లోకి వస్తాయీ... మేమందరం ఈ ఆషాఢ విరహం అనుభవించిన వాళ్ళమేగా! అందుకే ఓ కవిగారు అన్నారు 'విరహము కూడా సుఖమే కాదా!' అని... సో...ఫోన్‌లలో అచ్చట్లు ముచ్చట్లు చెప్పు కుంటూ ఎంజాయ్ చేసేయ్". అన్నాడు.

"నీకేం బానే చెపుతావురా! నీకూ, నాకూ ఒకేసారి పెళ్లి సంబంధాలు చూడడం మొద లెట్టారు మన పెద్దలు... లక్కీగా మొదటి పెళ్లి చూపులలోనే నువ్వు జాక్ పాట్ కొట్టేసావు... నీ కూతురికి పదేళ్ళు వచ్చాక... నాకు ఇప్పటికి పెళ్లియోగం పట్టింది... ఇలా ముహూర్తం పెట్టారో లేదో... నా గ్రహచారం... లాక్డౌను పెట్టారు...

అందరినీ పిలిచి ధూం ధాంగా చేసుకుందామనుకున్నాను. ఇప్పుడు తప్పితే మళ్లీ మంచి ముహూర్తం లేదట. ఒకవేళ ఆగితే... కుదరక కుదరక కుదిరిన సంబంధం తప్పిపోతుందేమో అని... ఏదో మా రెండు కుటుంబ సభ్యుల మధ్య పెళ్లి చేసుకోవలసి వచ్చింది..” అన్నాడు.

“పోన్లేరా! ఎవరినీ పిలవలేదని మేము ఎవరం ఏమనుకోవడం లేదు... ఇప్పటికైనా నీకు పెళ్లి అయింది... అదే పదివేలు... హేపీగా ఉండండి... విష్ యూ హేపీ మేరీడ్ లైఫ్... బై.. ఉంటారా... మళ్లీ చేస్తాలే.” అంటూ అభినందనలు తెలిపాడు మోహన్.

ఫోన్ పెట్టేసి– దీర్ఘంగా నిట్టూర్చాడు కిరీటి.

✦✦✦

చిన్నప్పటి స్నేహితుడు మోహన్.... చదువుపూర్తవగానే గీతతో పెళ్లి అవడం, ఉద్యోగరీత్యా అమెరికా వెళ్లడం ఒకేసారి జరిగాయి. ఇద్దరు పిల్లలు కూడాను... కిరీటికి మాత్రం ముచ్చటగా ముప్ఫై ఐదో పుట్టినరోజు కూడా దాటిపోయింది...కానీ పెళ్లి యోగమే ఇంకా తోసుకురావడం లేదు.

ఆఫీసులో ‘క. కా. కి’ అనే పేరుతో... అంటే ‘కళ్యాణం కాని కిరీటి’ అని పాపులర్ అయిపోయాడు. తన తోటి వారందరికీ టకటక పెళ్ళిళ్ళుఅయిపోవడం... వాళ్లు చెప్పే హనీమూన్ ముచ్చట్లు, కొత్త కాపురాల కబుర్లు విని వినీ తనెప్పుడు చెపుతానో ఈ ముచ్చట్లు అన్నీ అనుకుంటూ ఉవ్విళ్ళూరిపోయేవాడు. కానీ .. అంతకంతకీ ఆ ఘడియ వెనక్కి పోయేది.... అతగాడి బామ్మ చూసే జాతకాలూ, తండ్రి చూసే ఆస్తులూ, అంతస్తులూ, తల్లి చూసే అతిశయాలూ, ఆర్భాటాలూ... వీటన్నిటి మధ్య ఏ సంబంధం చూసినా మాటల దగ్గరే ఆగిపోతున్నాయి. పోనీ ఎవరైనా అమ్మాయికి లైనేసి లవ్ మేరేజ్ చేసుకుందామన్నా... కిరీటికి అంత సీనూ లేదు.





ఇంతలో ‘కోతికి కొబ్బరి కాయ దొరికినట్టు.’ అన్ని రకాలుగా అనువుగా ఉండే సంబంధం ఒకటి కుదిరింది. రెండు వీధుల అవతల ఉండే సోమరాజు గారమ్మాయి సుభద్రతోనే. కిరీటికి పెళ్ళి కుదిరింది. తన బ్రహ్మచారి లైఫ్‌లోకి వైఫ్ రాబోతోందని... పట్టలేని ఆనందంతో గాల్లో తేలిపోయాడు. బంధుమిత్ర సపరివారంగా చేసుకోవలసిన పెళ్లి వేడుక కరోనా మూలంగా కేవలం రెండు కుటుంబ సభ్యులు... మూతికి మాస్కులేసుకుని... ఇంట్లోనే సింపులాతి సింపుల్‌గా.. మమ అంటూ ఏదో పెళ్లి అయింది అనిపించేసారు.


అయితే కొత్త పెళ్ళాంతో ఓ హనీమూనూ లేదు. ఓ సినిమా, షికారు కూడా లేకుండా పోయింది... మహమ్మారి కరోనా మూలంగా. తన హనీమూన్ గురించి ఎన్నెన్ని కలలు కన్నాడో అన్నీ కల్లలయిపోయాయి.


‘మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు’ పెళ్ళయిన వారంరోజులకే...కొంపలు మునిగిపోయేట్టు ఎవరో పిల్చినట్టు...‘ఆషాఢం’ వచ్చేసింది. కొత్త దంపతుల హుషారు మీద నీళ్లు చల్లేసింది. సుభద్ర పుట్టింటికి వెళ్లి పోయింది.

విరహగీతాలు పాడీ.. పాడీ, గొంతు బొంగురు పోయింది. ఫోన్‌లో ఆ బొంగురు గొంతు విని భయపడి అత్తగారు కరోనా టెస్టులు చేయించమని సలహా ఇవ్వడంతో మాట్లాడడం కూడా మానేసాడు.

అందరూ పౌర్ణమి కోసం ఎదురు చూస్తారు. వెన్నెల అంటే ఇష్టపడతారు... కానీ కిరీటి మాత్రం అమావాస్య కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూడసాగాడు. అమావాస్య ఎప్పుడు వస్తుందా? ఆషాఢం ఎప్పుడు వెడుతుందా? ఎప్పుడు తనూ తన భార్య ఒకే గూడులో చిలకా గోరింకలలాగా ఊసులాడుకుంటామా? అనుకుంటూ రోజులు లెక్కపెడుతూండగా... కిరీటి నెత్తిన అమృతం పోసినట్లు... ఆషాఢం వెళ్లి,






శ్రావణం రానే వచ్చింది. ఎగిరి గంతేసాడు.

కాపురానికి తీసుకురావడానికి ముహూర్తం పెట్టించారు సుభద్ర తల్లిదండ్రులు.

సుభద్ర రాక కోసం వళ్ళంతా కళ్ళు చేసుకుని కిరీటి ఎదురుచూడసాగాడు.

✦✦✦

కానీ... తెల్లవారగానే తెలిసిన వార్తతో... భూకంపం వచ్చినట్టయింది.

కిరీటికి ప్రపంచం తలకిందులైపోయింది.

ట్రింగ్.. ట్రింగ్... మోహన్ దగ్గర నుంచి మళ్ళీ ఫోను..

"హలో... కిరీటీ! ఈరోజు నుంచి శ్రావణ మాసం కదరా! చెల్లాయ్ ఎప్పుడు వస్తోంది? నీ విరహ బాధలు అన్నీ గట్టెక్కిపోయాయిలే... చెల్లాయ్ రాగానే వీడియో కాల్ చేసి పరిచయం చెయ్యి. గీత కూడా తన వదినని చూడాలనుకుంటోంది" అనేసరికి...

ఏడుపు గొంతుతో-"ఏం చెప్పమంటావురా? నా రోజులు బావులేవు... విధి నా మీద పగ పట్టింది. సుభద్ర వాళ్లు ఉండే వీధిలో ఎవరికో కరోనా పాజిటివ్ రావడంతో... పోలీసులు ఆ వీధిలోకి బయటవారు ఎవరూ వెళ్లకుండా.. లోపలున్నవారు బయటకి రాకుండా బారికేడ్లు పెట్టేసి కాపలా కూర్చున్నారు." చెప్పాడు కిరీటి.

"అయ్యో! ఔనా!... నెల్లాళ్ళుగా ఎదురు చూసావు... ఇప్పుడు ఇలా అయిందేంట్రా! బేడ్ లక్! సరే చేయగలిగిందేం లేదు. పద్నాలుగు రోజులు ఓపిక పట్టు... ఆ తర్వాత ఫోన్ చేస్తా. అప్పుడు చెల్లాయిని పరిచయం చేద్దువు కాని... ఉంటా... బై!" అన్నాడు మోహన్.

అనుకున్నట్టే... పదిహేను రోజుల తర్వాత-మోహన్, కొత్త పెళ్లికూతురు సుభద్రని చూద్దామని కిరీటికి వీడియో కాల్ చేసాడు.

ఫోన్ స్క్రీన్ మీద కిరీటిని చూసి నివ్వెరపోయాడు.- "ఏంట్రా? నువ్వు అసలు కొత్త పెళ్లి కొడుకువేనా? గడ్డం పెంచేసి ఆ మొహం ఏంటి?...ఏదీ చెల్లాయిని పిలు. తనతో మాట్లాడతాను! తను వచ్చేసాక కూడా నువ్విలా ఈసురో మంటూ ఉంటే తను ఏమనుకుంటుంది?" అన్నాడు మోహన్.


"ఏమన్నా అనుకోవడానికి అసలు సుభద్ర ఇక్కడకి వస్తేగా... ఇప్పుడు మా వీధి క్లోజ్ చేసి రెడ్ జోన్ పెట్టేసారు... మరో పదిహేను రోజులో, నెలరోజులో, ఎన్నాళ్ళో తెలీదురా!" అంటూ బావురుమన్నాడు కిరీటి.

"ఒరేయ్! మొత్తానికి, పెళ్ళి కాకముందూ, పెళ్లి అయాక కూడా నువ్వు-'క.కా.కి' పేరు సార్థకం చేసుకున్నావు కదరా!" అన్నాడు మోహన్.

"అంటే...." అన్నాడు కిరీటి అర్థం కాక.

"ఏముందీ! అప్పుడు 'కళ్యాణం కాని కిరీటి' వి. ఇప్పుడు 'కరోనా కాటు వేసిన కిరీటి' వి." అనేసరికి... పాపం కిరీటికి స్పృహ తప్పినంత పనయింది.

కరువు పట్టిన కిరీటి కాపురం... కరోనా కరువు రోజుల్లో.... ఆరునెలలు ఆషాఢమాసాలే అయ్యాయి.






సమాప్తం.




**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మాచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి పంపిన ఈమెయిల్ పట్టుకుని స్నేహితుని దగ్గరకు వెళ్తాడు చందు. అక్కడ రామం భార్య విషయం తెలిసి చందుకి ఓ సంబంధం గురించి చెబుతుంది. ఆ అమ్మాయిని హోటల్‌లో కలుస్తాడు చందు. ఆ అమ్మాయి చందుకి నచ్చదు. రచన డాన్స్ నేర్పించడానికి ఇందువాళ్ళింటికి వెళ్తుంది. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం జరుగుతూంటుంది...

**ప్రస్తుతం...**

**ఆ తర్వాత, ఇందు ఆమె స్నేహితురాళ్ళ గ్రూప్ డాన్స్ ప్రారంభం అయ్యింది.**

**పాటలో దరువు, ఊపు ఉండడంతో అందరూ దరువేస్తూ ఎంజాయ్ చేసారు.**

**"ఈ అమ్మాయి డాన్స్ బాగా చేసింది." ఇందును మెచ్చుకుంది సౌమ్య.**

**"ఆ అమ్మాయి, రాఘవరావు కూతురు. ఆ డాన్స్ కంపోజ్ చేసింది నా భార్యే." చెప్పాడు రామం.**

**సౌమ్య, అతని వంక మెచ్చుకోలుగా చూసింది.**

**ఓలే హాలంతా తిరిగి, ప్రతి అమ్మాయిని చూసాడు. కానీ సౌమ్య ఎవరో అతడికి అర్థం కాలేదు.**

**మరో కామెడీ స్కిట్ చేసారు. ఓలే మాత్రం అటు ఇటు తిరిగాడు.**

బాబు- "నాన్న! నువ్వు నాకు అబద్ధం చెప్పినవ్!"

తండ్రి-"అబద్ధమా? ఏం అబద్ధం చెప్పిన?"

బాబు-"మనల్ని దేవుడు క్రియేట్ చేసి, భూమి మీదికి పంపాడు అని చెప్పినవ్."

తండ్రి- "అందులో అబద్ధం ఏముంది?"

బాబు- "కాదంట! మనుషులు కోతి నుండి వచ్చారంట!"

తండ్రి- "కోతి నుండా? ఎవరు చెప్పారు?"

బాబు- "అమ్మ చెప్పింది!"

తండ్రి- ఆc!..అదీ మ్యాటర్... మీ అమ్మ పూర్వీకులందరూ కోతి నుండి వచ్చి ఉంటరు. అందుకే అట్ల చెప్పింది."

జనాలు సరదగా నవ్వుతుంటే, ఓలే మాత్రం జూ నుండి తప్పిపోయిన కోతి లాగా అటూ ఇటూ తిరిగాడు.

డిన్నర్ ప్రారంభం అయ్యింది కానీ... సౌమ్యను కనుక్కోలేకపోయాడు. ఇక ఉండాలా వెళ్ళిపోవాలా అని ఆలోచిస్తూ, అప్రయత్నంగా తన సెల్‌ఫోన్ తీసి కాల్స్ ఏమైనా వచ్చాయేమో నని చూసాడు. ఆ తర్వాత, ఫేస్‌బుక్‌లోకి వెళ్ళి, ఇప్పుడు నడుస్తున్న కార్యక్రమం తాలూకు పేజ్ లోకి వెళ్ళాడు.

అప్పటి వరకు ప్రోగ్రాంలో వేదికపై పార్టిసిపేట్ చేసిన వారి ఫోటోలను ఆ ఫేస్‌బుక్ పేజీలో కార్యనిర్వాహక సభ్యులు అప్లోడ్ చేసారు.

అంతే! ఓలే కళ్ళు మెరిశాయి.

ఆ ఫోటోలలో వేదికపై డాన్స్ చేసిన సౌమ్య ఫోటోను జూం చేసి, చుట్టుపక్కల చూసాడు. తన పక్క టేబుల్ దగ్గర భోజనం చేస్తున్న సౌమ్య,చందు,రామం,రచన...వీళ్ళందరూ కనిపించారు.

'ఇక నువ్వు తప్పించుకోలేవూ' మనసులో అనుకుంటూ తాను వెళ్ళి డిన్నర్ ప్లేట్ తీసుకున్నాడు.

ఐతే తాను కిడ్నాప్ చేయాల్సింది సౌమ్యను కాదని అతనికి తెలీదు. సౌమ్యను కిడ్నాప్ చేస్తే, జరగబోయేదేంటో కూడా అతడు కనీసం ఊహించను కూడా ఊహించ లేదు.

డిన్నర్‌లో తెలంగాణ వంటకాలు వడ్డించారు. సౌమ్య, చందు, రామం, రచన ఓ టేబుల్ దగ్గర తినసాగారు.

ఓలే సౌమ్యను గమనిస్తూ ప్లేట్‌లో ఉన్న తిండిని ఎలా తినాలో తెలియక తికమక పడ్డాడు.

ఆ ప్లేట్‌లో, తెలంగాణ వంటకాలైన సర్వపిండి ముక్క, చింతపండు పులిహోర, శనగలు గోంగూర, చిన్న గిన్నెలో పచ్చిపులుసు, జొన్న గట్క, కల్లెగూర, ఊరకోడిపులుసు, పాయ, మొక్కజొన్న గారెలు, చిన్నగిన్నేలో పాయసం... ఇవన్నీ ఉన్నాయి.

బడ్డీకొట్టు నడిపే వ్యక్తిని, విమానంలో కాక్‌పిట్‌లో కూర్చోబెట్టి–"విమానాన్ని తోలు.." అని చెబితే, ఏ మీట ఏదో తెలియక ఎలా కంగారు పడతాడో అలా కంగారుపడ్డాడు.

ముందు చికెన్‌ముక్క తీసి పాయసంలో నంజుకుని నోట్లో పెట్టుకుని– "ఛీ! ఇండియన్ ఫుడ్ ఇలా ఉందేంటి?" అనుకున్నాడు.

ఆ తర్వాత సర్వపిండి ఓ ముక్క తుంచి నోట్లో పెట్టుకొని కసాబిసా నమలబోయాడు... అది కాస్తా పంటి మధ్యలో ఇరుక్కుని, అక్కడే తిష్ట వేసింది.

పులిహోరలో పులుసు పోసుకొని... గారెలను ముక్కలు ముక్కలుగా హింసించి... ఆ పులుసులో వేసి తినబోయాడు. పులిహోరలో ఉన్న ఆవాలఘాటు నషాళానికి ఎక్కి, నక్షత్రాలు కనిపించాయి. వెంటనే ఆ ప్లేట్‌ను తీసుకెళ్ళి చెత్తబుట్టలో వేసి గుటగుట రెండు కోక్ టిన్నులు తాగేసాడు.

అప్పటి వరకు అతడి చర్యలను గమనించిన ఇందు, అతని దగ్గరికొచ్చి, ఇంకో ప్లేట్ ఇవ్వబోయింది.

"నో!నో!!"అన్నాడు ఆ ప్లేట్ వంక భయం భయంగా చూస్తు.

ఇందు, ఆ పదార్థాలు ఎలా తినాలో... స్వచ్ఛమైన స్పానిష్ భాషలో అతనికి వివరించి, బలవంతంగా ప్లేట్ ఇచ్చింది.

విమానం పైలట్, కోపైలెట్‌కు నేర్పిస్తున్నంత ఓపికతో చెప్పింది.

ఈసారి అతడు, ముందుగా పులిహోర కాస్త తిని, చికెన్ తిని, గారెలు పాయసంలో నంజుకుని తిన్నాడు.

అప్పుడే సైకిల్ నేర్చుకుంటున్న చిన్నపిల్లాడిలా ఒక లుక్ ఇచ్చి–"వెరీ టేస్టీ!"అన్నాడు మెచ్చుకోలుగా.

"మా ఇండియన్ ఫుడ్ బాలేదని మాత్రం ఎక్కడా అనకండి!" అంది ఇందు నవ్వుతూ.

"నో!నో!! చాలా బాగుంది. దీన్ని ఎలా తినాలో చెప్పినందుకు థాంక్స్. మీ ఇండియన్ అమ్మాయిలు చాలా మంచి వాళ్ళు!"అన్నాడు ఓలే, మెచ్చుకోలుగా.

ఆమె నవ్వి... థాంక్స్ చెప్పి, తాను తినడానికి ప్లేట్ తీసుకుంది.

తిన్న తరువాత...ఇక మేము వచ్చిన పని అయిపోయిందన్నట్లుగా చాలా మంది ఇళ్లకు వెళ్లిపోసాగారు.

సౌమ్య, చందుకు,రామానికి బై చెప్పి తన కారు కీస్ తీసుకొని కార్ పార్కింగ్ వైపుకు నడిచింది.


ఆ హాల్, ఊరికి అవతల ఉన్న కంట్రీ సైడ్ ఉండడం వల్ల..కార్లు ఆరు బయట చెట్ల కింద ఉన్న పార్కింగ్ ఏరియాలో పెట్టారు.

అప్పటికే ఓలే తుపాకీతో సిద్ధంగా ఉన్నాడు.

ఆమె తన కారు ఎక్కబోతుంటే,అకస్మాత్తుగా






ఆమె నోరు మూసేసి... తుపాకీ ఎక్కుపెట్టాడు.

"మర్యాదగా నా వెంట రా!... అరిస్తే చంపేస్తా!" అన్నాడు.

అతడి యాక్సెంట్‌ను బట్టి, అతడు మెక్సికన్ అని సులభంగా కనిపెట్టింది సౌమ్య.

ఐతే,తల తిప్పి అతడిని చూడలేదు.

"నడువు!" అన్నాడు.

అమెరికాలో పరిస్థితి ఎలా ఉంటుందో తెలుసు.

"డబ్బు కావాలా?... నా బ్యాగ్‌లో ఉంది!" అంది.

"నోరు ముయ్యి!... మర్యాదగా వచ్చి నా కారెక్కు!" అన్నాడు తుపాకీని ఆమె వీపుకు అదుముతూ.

ఆమె అతడి కారు దగ్గరికి వెళ్ళింది.

వెంటనే ఆమె కళ్ళకు గంతలు కట్టి... చేతులు, కాళ్ళు కట్టేసి... ట్రంక్(డిక్కీ)లోకి తోసాడు. ఆ తర్వాత, ఆమె పైన ఒక తెల్లటి దుప్పటి కప్పి, ఖాళీ కార్టన్స్ పెట్టాడు.

కారెక్కి, దూసుకుపోసాగాడు.

అతడు వెళ్ళిపోయిన అరగంటకు, రామం, రచన చందు హాల్‌లో నుండి బయటికి వచ్చారు.

"రాఘవరావు కూతురు ఇందు మస్తు డాన్స్ చేసింది. అమెరికాలో పుట్టి పెరిగినా, అక్కా అక్కా అనుకుంట మంచిగ మాట్లాడింది. మంచి పిల్ల లెక్కుంది!" అంది రచన.

"సరేలే... నిన్ను ఎవరు అక్కా అని పిలిచినా వాళ్లందరూ మంచి వాళ్లేలే!" అన్నాడు రామం.

చందు ముసిముసి నవ్వులు నవ్వాడు.




రామం తన కారులోకి ఎక్కి స్టార్ట్ చేసి, తన కారు లైట్ల వెలుగులో... ఓ చెట్టు కింద ఉన్న హోండా సీఆర్వీ కారును చూసి–

"ఇది సౌమ్య కారు!.. అదేంటి,సౌమ్య వెళ్ల లేదా?" అన్నాడు.

"బై చెప్పి... అప్పుడే వెళ్ళిందిగా!" అన్నాడు రామం.

"ఆ... ఆ పోరి షానా ఉషార్ పోరీ. ఎవరో దోస్తు కనిపించుంటది... మాట్లాడుకుంట కూసుందేమోలే..." అంది రచన.

"లేదు! లోపల ఎక్కువ మంది లేరు కదా? ఉంటే కనిపించేది కదా?" అన్నాడు రామం.

"జర్రంత ఎక్కువ తాగి ఉంటదిలే... కడుపుల గిట్ల తీన్ మార్ అయ్యుంటది... బాత్ రూంకు పోయిందేమోలే!" అంది రచన.

రామం కారు ఆపి, సౌమ్య సెల్‌ఫోన్‌కు కాల్ చేసాడు.

ఫోన్ రింగవుతోంది కానీ సౌమ్య ఎత్తడం లేదు.

"నిజమే బాత్‌రూంలో ఉందేమో లేరా!" అన్నాడు చందు.

రామం అది పట్టించుకోకుండా, కారు దిగి, సౌమ్య కారు వైపు నడిచాడు.

"వీడి లాయర్ బుద్ధి పోనిచ్చుకున్నాడు కాదు. అన్నీ అనుమానాలే!" అన్నాడు చందు.

రచన సమాధానం చెప్పలేదు.

రామం... సౌమ్య కారు దగ్గరకి వెళ్ళి చూసాడు. కారులో సెల్ ఫోన్, సౌమ్య బ్యాగ్ కనిపించాయి.

కారు తలుపు తెరిచాడు. తెరుచుకుంది.

"డోర్ ఓపెన్ చేసి ఎక్కడికి వెళ్ళిందబ్బా?" అనుకుంటూ చుట్టూ చూసాడు.

ఈలోపు, చందు, రచన ఇద్దరూ కారు దిగారు.

"లోపలికి వెళ్ళి చూసొస్తాను. రచన నువ్వు లేడీస్ టాయ్‌లెట్‌రూం ఏరియాకు వెళ్ళి చూడు! చందు...నువ్వు ఇక్కడే ఉండు!" అనేసి రామం హాల్ లోకి వెళ్ళాడు.

✦✦✦

ఓలే కారు... హ్యూస్టన్ నుండి శాన్-ఆంటోనియో నగరం వైపుకు మోటార్ వే నుండి కాకుండా కంట్రీ సైడ్ నుండి దూసుకెళ్ళాడు.

రెండు నగరాలకు మధ్యలో ఉన్న ఓ నిర్జన ప్రదేశంలోని మూతపడి ఉన్న పాత కార్ల షెడ్ ముందు అతని కారు ఆగింది.

కారు దిగి షెడ్ తలుపు తెరిచాడు.

ఆ తర్వాత, డిక్కీ తెరిచాడు.

ఆమె కిందికి దిగింది.

ఆమెను నడిపించుకుంటూ షెడ్‌లోకి తీసుకెళ్లి, లోపలి నుండి తాళం వేసాడు.

లోపల పెద్ద హాల్, ఓ మంచం, టివి, ఫ్రిజ్, బాత్‌రూం, కొన్ని పేపర్లు, సామాన్లు ఉన్నాయి. బయటి నుండి చూస్తే ఫ్లాప్ సినిమాలా ఎంత చెత్తగా ఉందో... లోపల హిట్ సినిమాలా అంత అందంగా ఉంది.


ఆమె అసలు భయపడకపోవడం... ఓలేను కొంత అయోమయంలో పడేస్తోంది గానీ లేని గాంభీర్యాన్ని తెచ్చుకుంటూ-

"తప్పించుకోవాలని చూస్తే కాల్చి పారేస్తా!" అన్నాడు.

నోటికి ఉన్న ప్లాస్టర్ తీయమని సైగ చేసింది.

"తీస్తాను కానీ, అరిస్తే కాలుస్తా." అన్నాడు, ఆమె నోటి ఉన్న ప్లాస్టర్ తీసేస్తూ.

అలాగే కట్లతో మంచం మీద కూర్చుంటూ తాపీగా- "టివి పెట్టు!" అంది.




ఓలే, ఆమె ప్రవర్తనకు ఖంగుతింటూ... టివి ఆన్ చేసాడు.

టివిలో ఏదో లవ్ సినిమా వస్తోంది.

"ఏయ్! ఎం.ఎల్.బి ఛానల్ పెట్టు. బేస్ బాల్ లైవ్ ఉంది ఈ రోజు. హ్యూస్టన్‌కు డల్లాస్ టీం కు!" అంది.

బేస్ బాల్ గేం పెట్టాడు.

"ఇంట్లో కోక్ ఉందా?"

"లేదు! డాక్టర్ పెప్పర్ ఉంది!" అన్నాడు.

"నీ... ఎదవ దగ్గు మందులా ఉంటుంది అది. ఎలా తాగుతావ్? సరేలే... ఏదో ఒకటి. తీసుకురా పో! అసలే ఆ డిక్కీలో పడేసి తెచ్చావ్ కదా! ఒళ్లంతా చెమటలు!" అంది.

ఫ్రిజ్‌లో ఉన్న డాక్టర్ పెప్పర్ కూల్‌డ్రింక్ తీసి ఆమె చేతికి ఇచ్చాడు.


ఆమె కూల్ డ్రింక్ తాగుతూ-"నువ్వు కూడా బీరు గీరూ ఏమైనా తాగాలనుకుంటే తాగు!" అంది.

"నీకు భయంగా లేదా?" అన్నాడు.

"దేనికి? హ్యూస్టన్ టీం ఓడిపోతుందనా? నేనేమీ బెట్లు కట్టే రకాన్ని కాదే!" అంది.

"నేనంటే భయం లేదా?" అన్నాడు.


**(సశేషం)**






# కార్టూన్లు


నిజంగురూ!.. నీ జోక్ కి ఈ మాస్క్ చాటున నవ్వుతున్నాను..


ఆన్ లైన్ క్లాసులు కదా.. హోంవర్క్ చేయక పోతే.. పనిష్మెంట్ ఉండదనుకున్నావా..
చక్రవర్తి


పెళ్ళికి ఒప్పేసుకో బావా! అబ్బాయి, ఓ పెద్ద కుంభకోణంలో A1 ముద్దాయి గా వున్నాడు!


ఉద్యోగం యిస్తాం గానీ జీతాలు కాస్త ఆలస్యంగా యిస్తాం! సమ్మతమేనా?
శరత్ బాబు


అమ్మాయిని కరోన మాస్కులా ఉండగ చూశాడట! ఇప్పుడు చూసి. అమ్మాయి నచ్చలేదని. పెళ్లి వద్దని వెళ్ళి పోతుండు!?


వర్క్ ఫ్రం హోమ్ అలవాటై ఇక్కడ ఇమడ లేకున్నారు సార్.. గంట గంటకూ స్నాక్స్, టీలు వగైరాలు ఏర్పాటు చెయ్యాలట సార్!!
graph
SOFTWARE



కథ

# పెంపుడు పావురాలు

అభిమన్యు
9440204742

"సెంట్రీ....మడిసన్నాక కాస్త కళాపోషణ ఉండాలయ్యా... నే పోతే మడిసికి గొట్టుకి తేడా తెలీదయ్యా...."

ఈ డైలాగ్ కోసం ముత్యాలముగ్గు సినిమా పదిసార్లు చూసాడు దివాకరం.

'నిజమే ప్రతి మనిషి ఎంతో కొంత కళా పోషణ కలిగి ఉండాలి.' అని అనుకున్నాడు దివాకరం.

అనుకున్నదే తడవు 'కథలు రాయాలి' అని అనుకున్నాడు. ఎందుకంటే దివాకరం చిన్నప్పుడు వాళ్ల అమ్మమ్మ దగ్గర, నాయనమ్మ దగ్గర, తాతయ్య దగ్గర చాలా కథలు వాళ్ళు చెప్పగా విన్నాడు. రెక్కలగుర్రం, ఎగిరే చేపలు, బేతాళ కథలు... ఇలా చాలా కథలు విన్నాడు. వినేటప్పుడు అనుకున్నాడు 'నేను పెద్ద అయ్యాక కథలు రాయాలి' అని.

ఇదిగో ఇప్పుడు రాయాలి అని నిర్ణయించుకున్నాడు

దివాకరం బజారుకెళ్లి బండెడు కాగితాలు, డజన్ పెన్నులు కొని తెచ్చుకుని ముందేసుకున్నాడు. అయితే కథలు రాయడానికి పేపర్లు, పెన్నులు ఉంటే చాలదు. బుర్రలో గుజ్జు ఉండాలి. అది తెలిసి దివాకరం తెగ ఆలోచించేస్తున్నాడు. జుత్తు పీక్కుంటున్నాడు. 'గుఫ్‌గుఫ్' మని సిగరెట్లు ఊదేస్తున్నాడు.

ఎట్టకేలకు దివాకరం కథ రాసాడు.

ఓ పత్రిక ఆఫీసుకి పంపాడు. అప్పట్నుంచి పోస్ట్‌మేన్ కోసం చకోరంలా ఎదురు చూడసాగాడు.

"లింగూ లిటుకు మని ఒక్క కథ రాస్తే ఎలా! అలా నిర్విరామంగా రాస్తుండాలి." అని ఇంట్లో శ్రీమతి, బయట స్నేహితులు, ఆఫీసులో కొలీగ్స్ ఉపదేశం చేసారు.

ఇక అంతే 'నిప్పు తొక్కిన కోతి'లా, 'మిరపకాయలు తిన్న కాకి' లా రెచ్చిపోయాడు దివాకరం.

అగ్గిపుల్ల, కుక్కపిల్ల, సబ్బుబిళ్ళ, జారుడుబల్ల, ఆడపిల్ల ఇలా కళా వస్తువు ఏదైతైనేం క్రియేటివిటీ ముఖ్యం అంటాడు దివాకరం. అందుకే రెస్ట్‌లెస్‌గా పుంఖానుపుంఖాలుగా కథలు రాసి పత్రిక ఆఫీసుకి పంపించేస్తున్నాడు దివాకరం.

రోజులు గడుస్తున్నాయి.


దివాకరం పంపిన కథలు తిరిగి వస్తున్నాయి 'పెంపుడు పావురాలు'లా.


వాటిని చూసి దివాకరం బుర్ర తిరిగిపోతోంది. తిరిగి వచ్చిన కథల్ని చదివాడు. మళ్ళీమళ్ళీ చదివాడు అన్నీ బాగానే ఉన్నాయి. ఎందుకు తిరిగి వస్తున్నాయో అర్థం కావడం లేదు. పత్రికవాళ్ళు కారణం వ్రాయరు.

రైటర్ అంటే ఆషామాషీ కాదు. నీలాగ కథలు అందరూ రాయలేరు. అది పూర్వజన్మ సుకృతం. నీ కథలు అచ్చుకు నోచుకోవాలంటే మాకు మందుపార్టీ ఇవ్వాలి. దీనినే భూత పూజ' అంటారు." అని మిత్రులందరూ దివాకరంని ఎత్తేసి పార్టీ తీసుకున్నారు.

దానికి అయిదు వేలు వదిలింది.

ప్రముఖ రచయితలు రాసిన కథల






పుస్తకాలు, కథలెలా రాయాలి లాంటి పుస్తకాలు తెచ్చుకుని చదవసాగాడు దివాకరం.

దివాకరం ఇల్లు ఊరు చివర ఉంది. ఒక రోజు పోస్ట్‌మేన్ వచ్చి "తిరిగివస్తున్న మీ కథలు రోజూ తేలేక నా కాళ్ళు పీకుతున్నాయి. ఇక నుంచి మీరే పోస్ట్‌ఆఫీస్‌కి వచ్చి మీ కవర్లు తీసుకువెళ్ళండి." అని చెప్పేసాడు.

దివాకరం కథలు పత్రికల్లో రాకపోయినా... 'దివాకరం కథలు రాస్తాడు' అని అటు ఆఫీసులో, ఇటు మిత్రులు, బంధువర్గంలో అనుకోవడం దివాకరంకి ఆనందంగా ఉంది.

దివాకరం కథలు రాయడం మానలేదు. అవి తిరిగి రావడం మానలేదు.

'ఊహ' వారపత్రిక నుండి దివాకరంకి ఉత్తరం వచ్చింది– "మీ 'దశమగ్రహం' కథ ప్రచురణకు స్వీకరించాము. వీలు వెంబడి ప్రచురిస్తాం." అని.

అంతే దివాకరం ఎగిరి గంతేసాడు.

భార్యను గట్టిగా వాటేసుకుని విషయం చెప్పాడు దివాకరం.

"పోన్లెండి ఇన్నాళ్ళకు కాదు...కాదు ఇన్నేళ్ళకు పత్రికవాళ్ళు మిమ్మల్ని గుర్తించారు. కంగ్రాట్స్!" అని ఓ హగ్ ఇచ్చి– "ఈ సందర్భంగా నాకు పట్టుచీర కావాలి. " అని గోముగా అడిగింది శ్రీమతి.

✦✦✦

ఊహ పత్రిక వారం వారం కొనడం మొదలుపెట్టాడు దివాకరం.

"నీ కథలన్నీ సంకలనంగా తీసుకువస్తే బాగుంటుందోయ్ దివాకరం." అని ఓ పెద్దాయన సలహా ఇచ్చాడు.

ఆ సలహా పట్టుకుని తన కథలు తీసుకుని ఇద్దరు, ముగ్గురు పబ్లిషర్స్‌ని కలిసాడు దివాకరం.

"ఈ రోజుల్లో కథల పుస్తకాలు ఎవ్వరూ కొనడంలేదు. పెద్ద పెద్ద రచయితల పుస్తకాలే వెళ్లడం లేదు. అయినా రాసేవారు ఎక్కువై పోయారు. పత్రికలు తక్కువ అయిపోయాయి. అన్నీ సెల్‌లో చూసుకుంటున్నారు. వాస్తవం చెప్తున్నాం. తర్వాత మీ ఇష్టం." అని పబ్లిషర్స్ అనేసరికి దివాకరం ముఖం చిన్నబోయింది.

✦✦✦

ఓ సాహితీ సంస్థ నుండి దివాకరంకి లెటర్ వచ్చింది.

"సాహిత్యానికి మీరు చేస్తున్న కృషి అద్భుతం. మీ కథలు పత్రికల్లో రాకపోయినా మీరు చాలా కథలు రాసారని మేము గుర్తించాం. కావున మీకు సన్మానం చేయాలని మా సంస్థ నిర్ణయించింది. మీకు త్వరలో సన్మానం తేది తెలియజేస్తాం." అని ఉంది.

దివాకరం చాలా ఆనందంగా ఉన్నాడు. ఇన్నాళ్ళకి ఈ రైటర్‌ని గుర్తించి... సన్మానం చేయబోతున్నారు.' అని.


రెండురోజులు తరువాత ఆ సంస్థ నుండి లెటర్ వచ్చింది. "అనివార్య కారణాల వలన డబ్బుకు ఇబ్బంది కలిగింది. అయినా మీ సన్మానం ఆపం. కాకపోతే మీరు విశాల హృదయంతో పాతికవేలు సర్దితే ఆ సన్మానం రోజున మీ డబ్బు మీకు పువ్వుల్లో పెట్టి ఇవ్వగలం. గమనించగలరు." అని.

దివాకరం తొందరగా స్పందించాడు.

బ్యాంకుకెళ్లి ఆ సంస్థకి డబ్బులు పంపాడు.

రోజులు గడుస్తున్నాయి. దివాకరం పోస్టాఫీస్ చుట్టూ తిరుగుతున్నాడు ఆ సంస్థ పంపించే లెటర్ కోసం. పోస్టాఫీస్‌కి వెళ్లిన ప్రతిసారీ తిరిగి వచ్చిన కథలు ఇస్తున్నారు వాళ్ళు.

పాపం దివాకరం పరిస్థితి తేలు కుట్టిన దొంగలా అయ్యింది.



# త్రాసులో మోసం

యు.విజయశేఖర రెడ్డి
9959736475



"శేఖర్ గారూ! ఈ రోజుపాత న్యూస్ పేపర్లను కిలో పన్నెండు రూపాయలలాగా ఇంటి మీద పేపర్లు కొనే అతనికి అమ్మాను. మీరు కిలో ఎనిమిది రూపాయలలాగా అతనికే అమ్మారట కదా?" అన్నారు మా ఫ్లాట్లో ఉండే రామారావు రోడ్డు మీద ఎదురుపడి.

"రామారావుగారు! ఆ పేపర్లు కొనే అతని త్రాసును పరిశీలించారా? లేక మాములుగానే అమ్మేశారా?"

"త్రాసును పరిశీలించడమేమిటండీ?"

"అతని త్రాసులో మోసం ఉంది... త్రాసుకు కట్టిన తాళ్లకు, కర్ర మధ్యలో బ్యాలెన్స్ చేసే చోట మేకు వుంటుంది అది కనబడకుండా గుడ్డలో దిగేసి ఉంటుంది... తూకాపురాయి కిలోది ఉంటుంది కానీ పేపర్లు మాత్రం రెండు కిలోలు వేసి తూస్తాడు. ఎక్కువ ధరకు పేపర్లు అడిగితే ఈ త్రాసుతో తూస్తాడు."

"తూకంలో ఇంత మోసం ఉందా?"

"మీ పేపర్లు ఎన్ని కిలోలుగా తూచాడు?"

"పదిహేను కిలోలుగా తూచి నూట ఎనభై రూపాయలిచ్చాడు"

"అంటే అవి ముప్పయి కిలోలన్నమాట అసలయితే రెండువందల నలభై రూపాయలు రావాలి...అంటే మీకు అరవై రూపాయలు నష్టం వచ్చింది."

"మీరు ఎన్ని కిలోలు అమ్మారు?"

"నేను ముప్పై కిలోలు అమ్మాను. కిలో ఎనిమిది రూపాయలుగా అయితే రెండవ త్రాసు తీస్తాడు. ఇది పూర్తిగా ఇనుప త్రాసు. ఇందులో మోసం ఉండదు నాకు రెండువందల నలభై రూపాయలు వచ్చాయి.

బజారులో కానీ, షాపుల్లో కానీ పాత పేపర్లు కిలో పది రూపాయలుగా కొంటారు. మనం వాటిని ప్రతిసారి అక్కడకు తీసుకు పోయి అమ్మలేము. ఇంటివద్ద కొనే ఆ పేపర్లతను మన వద్ద కొని, పాత న్యూస్ పేపర్లు కొనే పెద్ద షాపుల్లో అమ్ముకుంటాడు.. కిలోకు రెండు రూపాయలు లాభం లేనిదే అతను వ్యాపారం ఎలా చేస్తాడు?... మనం బేరమాడితే మనకే నష్టం. బేరమాడే వాళ్లకు ఒక త్రాసు, అతను చెప్పిన రేటుకు ఇస్తే ఇంకో త్రాసు వాడతాడు" అని వివరంగా చెప్పాను.

రామారావు ముఖంలో నెత్తురు చుక్కలేదు.





# దెయ్యాల కొంప

**కోలపల్లి ఈశ్వర్**

**జరిగిన కథ:** శ్రీనివాసరావు ఇంట్లో అద్దెకుండటానికి ఎవరొచ్చినా ఆ ఇంట్లో దెయ్యాలున్నాయని, భయపెట్టి వెనక్కి వెళ్ళిపోయేట్లు చేస్తుంటాడు శ్రీనివాసరావు మేనల్లుడు పాపారావు. రాజేంద్ర కలంస్నేహితురాలు పల్లవి తండ్రి శ్రీనివాసరావు. ఉద్యోగం వచ్చి శ్రీనివాసరావు ఇంట్లో అద్దెకి దిగుతాడు రాజేంద్ర. భానుప్రకాష్‌తో శ్రీనివాసరావు ఇంట్లో దెయ్యాలున్నాయని ఆ ఇంట్లో అద్దెకి దిగొద్దని చెప్తాడు రాజేంద్ర. ఆ విషయం శ్రీనివాసరావుకి తెలిసి కోపంగా రగిలిపోతూ రాజేంద్రని నిలదీస్తాడు. ఆ పరిస్థితి నుంచి సమయస్ఫూర్తితో బయటపడతాడు రాజేంద్ర. ఆ ఇంట్లో దెయ్యాలున్నాయని భయపెడుతున్న అప్పారావు పని పట్టేందుకు అప్పారావు దగ్గరకు వెళతాడు రాజేంద్ర. **అప్పుడు...**

**ఎవరో బ్యాంకాయన వస్తే, చేరనివ్వకుండా చేసింది కూడా నేనే! అతను అదురుకుని ఆరు మైళ్ళు పరుగెత్తేలా చేసాను... కానీ, రాత్రి ఆ ఇంట్లో రక్తపువర్షం కురిసిందని మీరు ఇంత ఇదిగా ఇపుడు చెబుతుంటే... నాకు మతిపోతోంది. సో... ఆ ఇంట్లో నిజంగానే దెయ్యాలన్నాయన్న మాట. నేనేదో ఆట పట్టిస్తుంటే, అది నిజమై కూచుందే..."**

"ఇంకా సందేహం దేనికండీ! ఆ ఇంట్లో దెయ్యాలు ఉన్నాయన్నది సెంట్‌పర్సంట్ నిజం. నిజం...నిజం!" అని కొద్దిగా పాజ్ ఇచ్చి...

"వెళ్ళొస్తా పాపారావ్‌గారూ! సారీ, వెళ్ళొస్తానండీ పాపారావ్‌గారూ! నేను అర్జెంట్‌గా ఇంకో ఇల్లు ఏదైనా వెతుక్కోవాలిగా? ఈసారికి మీ మామగారికి కనిపించనంత దూరంగా వెళ్లాలి. సీతమ్మధార, బాలాజీనగర్ ఆ ప్రక్కన వెళ్లి ఇల్లు వెతుకుతాను." అంటూ నిలబడ్డాడు రాజేంద్ర.

సిన్సియర్‌మాన్‌లాగా ఉంది అతని ప్రవర్తన.

✦✦✦

"గ్రాండ్ సక్సెస్ అంకుల్!..." అన్నాడు రాజేంద్ర ఇంటికి తిరిగి వస్తూనే–ఒక్క అంగలో శ్రీనివాసరావుని చేరుతూ.

"ఏమైంది? ఏమైంది??" అన్నారు పల్లవి, శ్రీనివాసరావులు సంయుక్తంగా.

"అంతా నేను అనుకున్నట్టుగా, మీకు చెప్పినట్లుగానే జరిగింది. ఆ పాపిగాడితో నేరం ఒప్పించేసి, ఇదిగో ఇందులో రికార్డ్ చేసేసా.... ఈ ఆపరేషన్‌లో నా తెలివిని వజ్రంలాగా వాడాను. బాగా సానబెట్టాను. నా తెలివినంతా ఉపయోగించాను. ఆ పాపారావు దంగైపోయి, నిజం బయటపెట్టేలా చేసాను." అంటూ ప్యాంటు జేబులోంచి ఓ మినీ టేప్‌రికార్డర్‌ని బయటికి తీసాడు రాజేంద్ర ఉత్సాహంగా.

సరిగా సిగరెట్ ప్యాకెట్ అంత ఉన్న ఇంపోర్టెడ్ టేప్‌రికార్డర్ అది. దాన్ని బల్లమీద పెట్టి ప్లే బటన్ నొక్కాడు రాజేంద్ర.

"మీరా? ఏంటి మళ్లీ వచ్చారు? రండి"

"ఆ ఇంట్లో వుండడం నావల్లకాదు పాపారావ్‌గారూ! రాత్రి ఏమయ్యిందో తెలుసా? ఆ ఇంట్లో ఉన్న మిగతా నాలుగు పోర్షన్‌లలోనూ రక్తపు వర్షం కురిసింది...."

టేప్‌రికార్డర్‌లోంచి రాజేంద్ర పాపారావ్‌ల సంభాషణ వినిపిస్తుంటే – ఆ తండ్రీ కూతుళ్ళిద్దరూ ఆసక్తిగా, ఆసాంతం ఆసక్తిగా విన్నారు.

✦✦✦

మర్నాడు మళ్లీ అదే సమయానికి –

"గ్రాండ్ సక్సెస్ అంకుల్!" అన్నాడు అప్పుడే పాపారావ్ వాళ్ళ రూం నుండి తిరిగొచ్చిన రాజేంద్ర అచ్చం అంతకుముందు రోజులాగే.

"ఏమైంది? ఏమైంది??" పల్లవి, శ్రీనివాసరావులు కూడా అచ్చం అంతకుముందు రోజులాగే సంయుక్తంగా అడిగారు.

"అంతా అనుకున్నట్టే అయ్యిందంకుల్! నా వజ్రపు బుర్ర పాదరసంలా పనిచేసింది. నేను పాపారావ్‌గాడి గదికి వెళ్లి వాడికి నిన్నటి టేపు వినిపించాను. ఇది డూప్లికేట్ టేపు మాత్రమే. ఇలాంటివి నాదగ్గర ఇంకా ఓ అరడజను ఉన్నాయ్! పైగా సెల్‌లో కూడా రికార్డ్ చేసాను. దీన్ని గనక పోలీసులకు హేండోవర్ చేసి, నీ

మీద కేసు పెడితే–ఏమవుద్దో ఆలోచించు... ఊహించు... భవిష్యత్తుని గమనించు... నిన్ను ఛీటింగ్ కేసు క్రింద బొక్కలో తోసేస్తారు." అని వాడిని బాగా బెదిరించేసాను." సంబరంగా చెప్పాడు రాజేంద్ర.

"దానికి వాడేమన్నాడు? అదురుకుని చచ్చాడా?" శ్రీనివాసరావు ఆత్రంగా అడిగాడు.

"వాడేమంటాడంకుల్ ఇంక? మూసుకుని కూర్చున్నాడు. చెప్పాల్సిందంతా నేనే చెప్పాను. అర్జంటుగా ఈ ఊరు విడిచి గనక వెళ్ళిపోకపోతే నీకు శ్రీకృష్ణ జన్మస్థానమే గతి... అందులో ఇప్పుడు శిక్షలు కఠినతరం చేస్తున్నారు.... అని గట్టిగా వార్నింగిచ్చాను. ఊహించి రెండు నేరాలూ– వాటికి పడిన శిక్షలు కూడా అచ్చం జరిగినట్టుగానే చెప్పాను. మా ఊర్లోనే ఇలా జరిగింది అంటూ వాస్తవం చెప్పినట్లుగానే చెప్పాను. హడల గొట్టాను." తల ఎగరేస్తూ చెప్పాడు రాజేంద్ర.

"దానికి వాడు ఒప్పుకున్నాడా?"

"మళ్లీ అదే మాట... అంటారేంటంకుల్? ఒప్పుకోక ఛస్తాడా? ఒప్పుకోకపోతే ఛస్తాడు." అన్నాడు రాజేంద్ర గర్వంగా. అంతా ఇంక తన చేతుల్లోనే ఉందన్నట్లు.

"అయితే మనకింక వాడి పీడ విరగడైపోయి నట్టేనా?" ఏమూలనో ఇంకా కాస్త అను మానం మెదులాడుతుంటే ఒకింత సందేహంగానే అడిగాడు శ్రీనివాసరావు.

"భలేవారే అంకుల్! ఇంకా అనుమానమా? సందేహమా? నేను ఇచ్చిన షాక్ ట్రీట్‌మెంట్‌కి అతనికి ఎన్ని జన్మలో గుర్తుకొచ్చాయ్. ఉయ్యాల్లో తాగిన ఉగ్గుపాలు కక్కించాను. వాడిక మీ జోలికి వస్తే వాడికి పుట్టగతులుండవ్. నా వార్నింగా?... మజాకానా? రేపు ఈపాటికిల్లా వాడు ఊరు వదిలి పారిపోతాడు. పరారైపోతాడు. పరుగు లంకించుకుంటాడు. జన్మలో తన ముఖాన్ని మీకు చూపించడు. నాదీ గ్యారంటీ." అన్నాడు రాజేంద్ర చిన్నగా కాలరు ఎగరేస్తూ.

"అబ్బ! ఎంత చల్లని మాట చెప్పా వయ్యా!... నా ఆయుష్షు కూడా పోసుకుని నిండునూరేళ్ళు చల్లగా ఉండు. అమ్మా! పల్లవీ! ఈ శుభసందర్భంలో సేమ్యా పాయసం చెయ్యమ్మా..... అబ్బాయి నోరు కూడా తీపి చేద్దాం." అంటూ శ్రీనివాసరావు ఆనందంగా నవ్వాడు.

తన సహజ ధోరణిలో రాజేంద్ర వైపు మురి పెంగా చూసాడు. 'నీ రుణం తీరదు బాబూ!' అన్నట్లు.


✦✦✦


సాక్ష్యాధారాలతో సహా పోలీసులకు పట్టిస్తాం అంటే ఎవరు మాత్రం బెదిరిపోకుండా ఉండ గలరు?... అదిరిపోకుండా ఎవరు మాత్రం ఉండ గలరు?

అసలే పాపారావ్ ఒకసారి పోలీసుల చేతిలో దెబ్బలు తిని ఉన్నాడేమో, గోల్డ్ చెయినూ, ఉంగ రమూ కోల్పోయి ఉన్నాడేమో... రాజేంద్ర ప్రయో గించిన బెదిరింపు మంత్రం అతనిమీద బ్రహ్మాం డంగా పనిచేసింది.

మామాజీ మీద కసి తీర్చుకోవడం కన్నా... ఎక్కడో ఓచోట ప్రాణాలతో పదిలంగా ఉండడమే మేలనిపించి, అతను ఊరు వదిలి వెళ్లిపోయాడు.

అలా సమస్యని అవలీలగా పరిష్కరించేసిన






రాజేంద్ర ఆ మీదట తదుపరి కార్యక్రమాల్లో నిమగ్నమయ్యాడు.

తదుపరి కార్యక్రమం అనగా– శ్రీనివాస రావుగారి ఇంటిముందున్న 'టులెట్ బోర్డ్'ని శాశ్వతంగా తొలగించుట ఎలా?' అన్నది.

ఫలితంగా ఓ పదిరోజులు తిరిగేసరికల్లా శ్రీనివాసరావ్ ఇంట్లో ఖాళీగా ఉన్నా నాలుగు పోర్షన్స్‌లోనూ ఎవరో వచ్చి చేరిపోయారు.

చెడగొట్టడానికి ఇప్పుడు పాపారావ్ లేడుగా!

✦✦✦

'టులెట్ బోర్డ్'ని అక్కడే పడేసి శ్రీనివాసరావ్ నిచ్చెన మీదుగా క్రిందకు దిగుతుండగా–

అతగాడి కంట ఓ పడరాని దృశ్యం పడింది.

రాజేంద్ర...ఎంతో బుద్ధిమంతుడనుకున్న రాజేంద్ర...సకల సద్గుణ సంపన్నుడనుకున్న రాజేంద్ర... అపర సంస్కారవంతుడనుకున్న రాజేంద్ర... సచ్ఛీలుడనుకున్న రాజేంద్ర...

వరండా మీద నిలబడి ఉన్న తన కూతురి బుగ్గమీద చిటిక వేస్తూ ఏదో అంటున్నాడు.

దానికి తన కుమార్తె అతని చెంప పగల గొట్టాల్సిందిపోయి... బిడియంగా నవ్వుతూ కళ్ళు వాల్చి తను కూడా ఏదో అంటూ ఉంది.

అంటే?!.....అంటే!!??

శ్రీనివాసరావుకి సీన్ అర్థమైపోయింది. వాళ్లిద్దరూ ప్రేమించేసుకుంటున్నారని.

ఎంతయినా ఆడపిల్ల తండ్రి కాబట్టి... ఆ ప్రేమ దృశ్యం చూడగానే అతని భృకుటి ఆటోమేటిగ్గా ముడిపడింది.

✦✦✦

"స్కౌండ్రల్! మా అమ్మాయి స్నేహితురాలి అన్నయ్యకదాని... ఉండటానికి చోటిస్తే నా కూతురికే లైన్ వేస్తావుట్రా దొంగరాస్కెల్! గెట వుట్!" శ్రీనివాసరావు ఆగ్రహంగా అరిచాడు.

"నాన్నా!... ఇందులో ఆయన తప్పులేదు నేనూ, వారూ ప్రేమించుకుంటున్నాం... మీ అంగీకారంతోనే పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాం."

"షటప్! ప్రేమించుకోడానికి అవసరం లేక పోయినా నా అంగీకారం–ఇప్పుడు పెళ్లికి కావాల్సి వచ్చిందా? నేనీ పెళ్లికి చచ్చినా అంగీకరించను." అరిచాడు శ్రీనివాసరావ్.

అంతలో రాజేంద్ర ధైర్యం చేసుకుని పెదవి విప్పాడు.

"ఎందుకంకుల్!... అంతలేసి మాటలు అంటారు? మీరు...." అతనింకా ఏదో అనబోతుంటే...

"షటప్! నిన్ను నోరు ముయ్యమన్నానా! గెటవుట్! నేను మెడ పట్టి బయటకు గెంటక ముందే మర్యాదగా బయటికి వెళ్లిపో."

"నాన్నా! ఆయన్ని గనక ఇంకొక్క మాట అన్న సహించను." పల్లవి రోషంగా అంది.


"ఆహాఁ! వ్యవహారం అంతదాకా వచ్చిందా? అవునూ! సహించకపోతే ఏం చేస్తావ్? " ఆమె చెంప ఛెఢేల్ మనిపించాడు శ్రీనివాసరావు.

"అబ్బా!" అంటూ చెంప పట్టుకుని నిట్ట నిలువునా కూలబడిపోయింది పల్లవి.

✦✦✦

తన చిట్టితల్లి, తన బంగారుకొండ మీదనా తను చెయ్యి చేసుకుంది. నెవ్వర్! స్పృహ ఉన్నంతలో ఎట్టి పరిస్థితుల్లో తను చెయ్యి చేసుకోడు. ఇంపాజిబుల్. కూతురు ఎవర్నయినా ప్రేమించిందని తెలిస్తే సినిమాతండ్రులు పై విధంగా చేస్తారు. కానీ, తనకలా చెయ్యాల్సిన అవసరం ఏముంది? రాజేంద్ర యోగ్యుడు, ఉత్తముడు, జెంటిల్‌మాన్ – పైగా ఎంతో తెలివిని ఉపయోగించి ఆ పాపిగాడి పీడ విరగడలయ్యేలా చేసిన






బుద్ధిశాలి, బుద్ధిమంతుడు తన ఇంట్లో ఒక్క పోర్షన్ కూడా ఖాళీగా ఉండకుండా, ఉంచకుండా చేసిన తెలివైనకుర్రాడు. అతన్ని బాహుబలి అని అనలేను గానీ–బుద్ధిబలి అని మాత్రం అనగలను. అనడం ఏంటి? బ్రహ్మాండంగా సర్టిఫికెట్ కూడా ఇస్తాను.

అలాంటివాడికి తన కూతురిని ఇవ్వడానికి తనకు అభ్యంతరం ఎందుకుండాలసలు?... రాజేంద్రలాంటి స్ఫురద్రూపి దొరకటం, అదృష్టం. రాజేంద్ర తనకి సరయిన అల్లుడు.

రాజేంద్ర పల్లవికి సరయిన మొగుడు.

రాజేంద్ర... తన ఆస్తికి వారసుడనదగిన మొనగాడు. అలా అనుకుంటుంటే శ్రీనివాసరావుకి చాలా హుషారుగా ఎంతో సంతోషంగా అనిపించింది.

ఆ హుషారులో, ఆ ఆనందంలో తాను ఉన్నది ఒక నిచ్చెన మీద అన్న సంగతి మర్చిపోయి, ఎగిరి ఓ చిన్న గంతులాంటిది వెయ్యబోయాడు.

ఫలితంగా దభేల్న క్రిందపడి, నడుం విరగ్గొట్టుకున్నాడు.

అంటే–నడుం పూర్తిగా ఎగిరిపోయిందని కాదు–జస్ట్–బెణికిందన్నమాట.

✦✦✦



ఓ గంట తర్వాత –

రాజేంద్ర ఒక పక్కా, పల్లవి ఒక పక్కా చేరి తన నడుముకు టైగర్‌బామ్ పూస్తుండగా–

"మీ పెద్దవాళ్ళని ఒకసారి పిలిపించగలవా బాబూ?" అన్నాడు శ్రీనివాసరావు రాజేంద్రతో

"దేనికంకుల్?" అడిగాడు రాజేంద్ర.

"దేనికేమిటోయ్? మీరిద్దరూ రహస్యంగా బుగ్గలు గిల్లుకోవడాలూ, సైగలు చేసుకోవడాలూ ఆపి... బాహాటంగానే అవన్నీ చేసుకోవడానికే! మీ పెద్దవాళ్ళు వస్తే వాళ్ళతో మాట్లాడి, మీ ఇద్దరికీ పెళ్లి చేద్దామని. మాట్లాడదామనీ." అన్నాడు శ్రీనివాసరావు.

'అబ్బ! ఎంత మంచి నాన్న!' అనుకుంది పల్లవి.

"అబ్బ! ఎంత మంచి మాంగారు!' అనుకున్నాడు రాజేంద్ర.

ఆయన ఆ టైంలో కూతురివైపు మురిపెంగా చూస్తున్నాడు.

రాజేంద్ర తన సహజ ధోరణిలో వాళ్లిద్దరినీ పొగడసాగాడు.

ఆ పొగడ్తలకి ముగ్గురూ నవ్వుకున్నారు.


✦✦✦

ఆరు నెలల తర్వాత –

పల్లవికి రాజేంద్రతో వివాహం అయ్యింది.

వరుడికి సొంత చెల్లెలయ్యుండి కూడా ఆ పెళ్లికి 'రాజేశ్వరి' (!!) రానేలేదు సుమండీ!

**శుభం**







కార్టూనిస్ట్ Ramakrishna ఫన్ ప్రశ్నలకు-


# సుదర్శనమ్ పంచ్ సమాధానాలు

*Cartoons: Dayakar*



✦ మంది ఎక్కువైతే మజ్జిగ పల్చనౌతుందంటారు. మరి మందు ఎక్కువైతే?

**మనిషి పలచనౌతాడు... పదిమందిలో!**



✦ మా కొంటె ప్రశ్నలకి మీరు తుంటరి జవాబులిస్తారు కదా... మరి మేమే తుంటరి ప్రశ్నలేస్తే..?

**అపుడు... కొంటె జవాబులు చెప్తాను!**




✦ అబద్ధాలాడితే ఆడపిల్లలు పుడతారంటారు! మరి, నిజాలు చెబితే..?

**అబద్ధాలాడితే ఆడపిల్లలు 'పుడతారు'.... అన్నది నాటి నానుడి! 'పడతారు' అన్నది నేటి న్యానుడి! ఇక నిజాలు చెప్తే అంటారా... 'చెడతారు'... చెప్పినోళ్ళు!!!**




✦ అస్మదీయుడైతే సరి... బాగున్నా బాగుండక పోయినా, వాడి పోస్టులకి లైకులు, సూపర్ కామెంట్లు... ఇదీ వరస ఈ మధ్య ఫేస్‌బుక్కుల్లో, వాట్సాప్‌ల్లో! ఈ వరస మారాలంటే?

**మారటానికి అది వరస కాదు సార్... 'దురద'! గో(గీ)క్కున్న కొద్దీ మా చెడ్డ 'సమ్మ'గా వుంటది! పొన్లెద్దురూ.... ఎవడి గజ్జి వాడిది, ఎవడి తుత్తి వాడిది!!**



✦ హాస్యరసానికి జీవం పోస్తున్న మీరు, మేము-అనగా హాస్యనటులు, కార్టూనిస్టులు! వీరిద్దరి మధ్య అనుబంధం గురించి మీ వ్యాఖ్య?!

**పెన్నుకీ... ఫన్నుకీ మధ్య వున్న బంధమే! కుంచెకీ... పంచ్‌కీ మధ్య వున్న బంధమే!**



✦ ఇన్నాళ్లూ ప్రతిదానికీ బి పాజిటివ్, బి పాజిటివ్ అనే వాళ్లు. ఇప్పుడీ కరోనా కాలంలో ఆ మాట చెబితేనే ప్రతివాళ్లూ హడలెత్తి పోతున్నారు! ఏమంటారు?!

**పాజిటివ్వా?... ఆ పదం మేము మేం జీవితంలో ఎప్పుడూ వినలేదే మాకేం హడలు?...అనే నెగెటివ్ జనమే బయట ఎక్కువున్నారు మహాశయా!**



✦ బాపు గారి 'మిస్టర్ పెళ్లాం' లో మంచి వేషం వేసి మెప్పించారు. ఆ వేషంలో "మిమ్మల్నెక్కడో చూసినట్టుంది" అనుకున్నారేమో మనసులో బాపు గారు?!

**అవును... పిచ్చి మారాజు! 'ఆయన కార్టూన్ల' లోనే చూసారని తెలీక...!**


Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P






With Jaquar Taps

Best Cartoon of the Month




**Sambamurthy Enterprises**
12-10-04, Convent Street,
Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548

Hasyanandam September 2020. RNI No. APTEL 08387/01/1/2003-TC




సత్కళాభారతి, హాస్యానందం సంయుక్తంగా నిర్వహిస్తున్న

# 2020 తెలుగు కార్టూనిస్టుల దినోత్సవ సభ

## ఆదివారం, సెప్టెంబర్ 20, 2020, సాయంకాలం 6గంటలకు

## తెలంగాణ సారస్వత పరిషత్తు, తిలక్‌రోడ్, హైదరాబాద్

ఆ రోజు మీతో పాటు ముఖ్య అతిధులు


డా॥ కె.వి.రమణ
తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు


శ్రీ తనికెళ్ళ భరణి,
ప్రఖ్యాత నటులు, రచయిత


డా॥ యండమూరి వీరేంద్రనాథ్,
ప్రఖ్యాత రచయిత


డా॥ సుదర్శనం
ప్రఖ్యాత హాస్యనటులు


శ్రీమతి భావరాజు పద్మిని
అచ్చంగా తెలుగు వ్యవస్థాపకురాలు


శ్రీ వి. సుబ్బరాజు,
బాపూరమణ అకాడమీ

హాస్యానందం నిర్వహించిన కార్టూన్ పోటీల బహుమతి ప్రదానోత్సవం

**తలిశెట్టిరామారావు స్మారక కార్టూన్ పోటీ విజేతలు:**

మొదటి బహుమతి- సునీల
రెండవ బహుమతి- మోహన్ కుమార్
మూడవ బహుమతి- మాంట్‌క్రిస్టో

ప్రత్యేక బహుమతులు పొందిన కార్టూనిస్టులు

అర్జున్ ✦ శేఖర్ ✦ ప్రసిద్ధ ✦ ప్రభాకర్ ✦ శర్మ ✦ రంగాచారి ✦ జెన్నా ✦ టి.ఆర్.బాబు ✦ వినోద్ ✦ ఓనావ ✦ కృష్ణ ✦ విజయ్ ✦ శ్రీధర ✦ తోపల్లి ఆనంద్ ✦ గుత్తుల శ్రీనివాసరావు ✦ కాశ్యప్ ✦ హరగోపాల్ ✦ ఎన్.ధీరజ ✦ వేముల ✦ షేక్ సుభాని

| శేఖర్ అవార్డు-2020 | బాపురమణ పురస్కారం | రాగతిపండరి పురస్కారం |
|---|---|---|
| కృష్ణ కిషోర్ | గిరి | శ్రీమతి పద్మ |

బాపు సీన్ ప్లే అవార్డు శ్రీ ప్రసాద్ కాజ

ప్రవర్ధమాన కార్టూనిస్ట్ ప్రోత్సాహక బహుమతులు చి॥శ్రీకర్, చి॥షణ్ముఖి ధరణి

నవ్వడం ఇష్టపడే అందరూ రావచ్చండోయ్!


జి. సత్యనారాయణ
సత్కళాభారతి


బ్నిం
సమన్వయకర్త


రాము.పి
హాస్యానందం

మాస్క్‌తో రావటం మాత్రం మర్చి పోకండి!